# నూతన ఉత్తేజంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు





- స్వయంగా గ్రామ కమిటీ లను పర్యవేక్షిస్తున్న
- ఏఐసిసి కార్యదర్శి, టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్,,జి. చిన్నారెడ్డి

**పెబ్బేరు, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

పెబ్బేరు మండలం పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇట్టి గ్రామ కమిటీలు మాజీ మంత్రివర్యులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్,,జి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఈ మూడు నెలల ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం చేస్తుందని తెలిపారు. ప్రజల్లో వచ్చిన ఈ మార్పులు చూసే వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలుపుతూ, ఈ మూడు నెలలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడితే విజయం తత్యము అని తెలిపారు. ఈరోజు యాపర్ల, చిన్న గుమ్మడం, తాండ, గుమ్మడం, తిప్పాయిపల్లి, అయ్యవారిపల్లి, పాతపల్లి గ్రామాలలో గ్రామ కమిటీ వేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా ఫిషర్మెన్ అధ్యక్షులు నందిమల్ల యాదవ్, యాపర్ల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరస్వామి నాయుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్, శ్రీరంగాపూర్ మండల్ యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ బుర్రమని రాములు యాదవ్, హరిబాబు, రాంరెడ్డి, జె. నాగరాజు, జె.శేఖర్, నరసింహ్మ, హేమంత్ రెడ్డి, గంధం అంజి, జిల్లెల ప్రవిణ్, రెడ్డి, దిలీప్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు వెంకటేశ్వర్లును పరామర్శ

- వైయస్సార్ టీపి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గ్యార నరేష్



**ఆలేరు టౌన్, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయుడు చింతకింది వెంకటేశ్వర్లు తండ్రి చింతకింది వాసుదేవ్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై బాధపడుతూ ఇటీవల మరణించగా శుక్రవారం ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్ టీ పి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గ్యార నరేష్ సీనియర్ పాత్రికేయుడు చింతకింది వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి వాసుదేవ్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత ఐదు, ఆరు సంవత్సరాలుగా తండ్రికి సేవ చేయడం హర్షణీయమని అన్నారు. గుడికెళ్లి దేవుడిని మొక్కిన, కన్నా తండ్రికి సేవ చేసిన ఒకటే అని అన్నారు. ఇంట్లో పెద్ద దిక్కుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీ పీ నాయకులు బండ్రు ఆంజనేయులు, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ జానిమీయ, ప్రసాద్, శేఖర్, సందీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు భరోసా

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మొర్రి బాలరాజు రోడ్డు ప్రమాదవశాత్తు మరణించగా వారి సతీమణి మంజుల కి రూ.2,00,000/- రూపాయల భారత రాష్ట్ర సమితి పార్టీ భీమా చెక్కును ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- యువనేత ప్రశాంత్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

వచ్చే నెల (జూలై)లో జరగబోయే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి యువ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన్నెగూడలోని జేఎంఆర్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) నియోజకవర్గ యువజన, విద్యార్థి విభాగాల నాయకులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే యువ సమ్మేళనం నిర్వహించే తేదీని ఖరారు చేస్తామని అన్నారు.

## కల్యాణ లక్ష్మి' దేశానికే ఆదర్శం

**కోరుట్ల, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల డా.సంజయ్ అన్నారు.. పేదింటి ఆడపిల్ల పెళ్లి ఖర్చుల భారాన్ని తగ్గించి తల్లి దండ్రులకు ఆసరాగా నిలిచి కుటుంబానికి అండగా ఉండాలని కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా కోరుట్ల పట్టణంలో మంజూరైన 20 లక్షల 2 వేల 320 రూపా యల విలువగల కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారంస్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం పేరు ఏంటి ఆడబిడ్డలకు వరం లాంటిది అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి పథకం లేదన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, ఇతర కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ మరమ్మత్తు అదనపు ఖర్చు నేను భరిస్తా





- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

**పాలేరు, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

నిండు కుండలా తలాపునే చెరువు , పారే కాలువ అయిన పొలాలకు నీరు రాక ఏండ్లు గడుస్తున్నాయి. రైతులకు నిరందించడానికి మేజర్ కాలువ మరమ్మత్తు కోసం ప్రభుత్వం 15 లక్షలు మంజూరు చేసిన అదనపు భారంతో కాంట్రాక్టర్ వెనకంజ వేయడంతో కూసుమంచి మండలం నాయకన్ గూడెం, భగవత్ వీడు గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు నీరు అందకుండా పోయింది. సమస్యను రైతులు స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా కాల్వ మరమ్మత్తు కు నిధులను మంజూరు చేపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో శుక్రవారం ఆయన కాలువను సందర్శించి, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కాల్వ మరమ్మత్తు కోసం అదనంగా అవసరమయ్యే మరో 3 నుండి 5 లక్షలు నిధులను తానే సొంతంగా భరిస్తారని ఎమ్మెల్యే కందాళ రైతులకు హామీ ఇచ్చారు. వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరగా కాల్వ మరమ్మత్తు పనులు చేపట్టాలని రైతులకు ఇబ్బంది లేకుండా త్వరగా నీరందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే ఔదార్యం పట్ల రెండు గ్రామాల రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందాల చొరవతో ఇకనైనా మా పొలాల్లోకి నీరు వస్తాయనే ఆశను వెల్లడిస్తున్నారు. డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, వైస్ ఎంపీపీ పద్మా రెడ్డి రామసహాయం బాలకృష్ణ రెడ్డి, సర్పంచ్ కాసాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థలను మూసివేయాలి

- మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



**హన్మకొండ, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

హన్మకొండ నగరంలోని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కృష్ణ అన్నారు శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కార్యాలయంలో ఆఫీస్ ఇంచార్జి మెసెంజర్ వేణుగోపాల్ రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలు నయీమ్ నగర్ లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బ్రాంచ్ లు ఓపెన్ చేసి విచ్చలవిడిగా నడుపుతున్నారు అన్నారు వేల లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అలాగే పాఠ్య పుస్తకాలు యూనిఫార్మ్ లు అమ్ముతున్నారు అన్నారు ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉంది అన్నారు. అలాగే మిగతా విద్య సంస్థలు శ్రీ చైతన్య నారాయణ ఎస్సార్ ఏకశిలా రామన్ ఈ స్కూల్స్ కూడా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ కూడా అమ్ముతున్నారన్నారు ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే నారాయణ విద్య సంస్థల ను మూసివేయాలి అన్నారు హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేటు స్కూల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు లేదంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాను : దాస్యం వినయ్ భాస్కర్



**హన్మకొండ, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 37 ఎడిషన్ ఒలంపిక్ డే రన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకవైపు సంక్షేమం మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో స్టేడియం లను ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జెఎన్ఎస్ స్టేడియంను ఒక స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఒలంపిక్ డే రన్ లో పాల్గొన్న క్రీడాకారులను అభినందిస్తున్నానని అన్నారు. క్రీడాకారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ క్రీడలను క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాను అన్నారు. కార్యక్రమానంతరం నేడు అంతర్జాతీయ హ్యాండ్ బాల్ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మేడిపల్లి నక్కర్త ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

- ఎంపీటీసీ మోటే శ్రీశైలం



**యాచారం, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

యాచారం మండలం, మేడిపల్లి నక్కర్త గ్రామంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపీటీసీ మోటే శ్రీశైలం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ని విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోటే శ్రీశైలం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ఈ యొక్క వస్తువులు ఇచ్చినందుకు విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. నోటు బుక్కలను తమ పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడంతో మోటే శ్రీశైలం కు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు సంగెం మల్లేష్, బన్నే జంగయ్య, బేత జంగయ్య, కందుకూరి బాలరాజు, ముంత గణేష్, స్కూల్ చైర్మన్లు ముచ్చర్ల లాజర్, ఎండి గౌస్, మోటే ప్రవీణ్, ఎండి హర్షద్, అడాల శివ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.

## బోరె మన్నెమ్మ గారికి నివాళు లర్పించిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

మంచాల మండలం, చిత్తాపూర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ బోరే నరసింహ తల్లి మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం రోజు చిత్తాపూర్ గ్రామానికి విచ్చేసి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్థివద్దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, స్థానిక నాయకులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ కి సంఘీభావం తెలిపిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద గురువారం రోజునా యూనివర్సిటీ అనుమతి లేకుండా కళాశాల యజమాన్యం మోసం చేసిందని తమ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ కళాశాల ఎదుట విద్యార్థులు తల్లిదండ్రులు బైఠాయించారు. ఈ విషయం స్థానిక విద్యార్థి నాయకుల ద్వారా తెలుసుకున్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ కళాశాల వద్ద జరుగుతున్న కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులకు మద్దతుగా కళాశాల ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, నాయకులు నంద కిషోర్, విద్యార్థి నాయకులపై కేసులు పెట్టి శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం కోర్టు వద్ద హాజరుపరచగా వారికి మద్ధతుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి సంఘీభావం తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రదీప్ రెడ్డి, బల శివుడు గౌడ్, తిరుమలరెడ్డి, శివ గౌడ్, ధనరాజ్, సురేష్, విద్యార్థి నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిగ్మా ప్రైవేట్ జూనియర్ కాలేజీపై చర్యలు తీసుకోవాలి





**హన్మకొండ, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హనుమకొండలోని వడ్డేపల్లిలో నిర్వహించబడుతున్న సిగ్మా ప్రైవేటు జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఒకచోటనే గుర్తింపు ఇస్తే అదే పేరుతో మూడు బ్రాంచ్ లు నిర్వహించడం, ప్రభుత్వము ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు 1760 రూపాయలు నిర్వహిస్తే, దానికి విరుద్ధంగా 45 వేల రూపాయలు ఫీజులు వసూలు చేయడం, మెటీరియల్ కోసం 6000, ధోబి కోసం 3000, వసూలు చేస్తూ తల్లిదండ్రులను దోచుకుంటున్నారు. హాస్టల్ నిర్వహణకు అనుమతి లేకుండానే హాస్టల్ నిర్వహించడం, కో ఎడ్యుకేషన్ కు అనుమతులు ఇస్తే, అమ్మాయిలకు అబ్బాయిలకు వేరువేరుగా తరగతులు నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు, విద్యార్థులకు సరిపడా టాయిలెట్ సౌకర్యం లేకపోవడం, అనుమతి పొందిన భవనానికి ఫైర్ సేఫ్టీ, లేకపోవడం, సెల్లార్లలోనే డైనింగ్ హాల్ నిర్వహించడం జరుగుతుంది. విద్య పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సిగ్మా ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

## జియో 5జీ సేవలు వినియోగించుకోండి

- పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**పాలేరు, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండల కేంద్రంలోని జియో కార్యాలయంలో శుక్రవారం జియో 5జి సేవలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతపరమైన శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మొబైల్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమైన విషయమని ఇట్టి అవకాశాన్ని అందిపుచ్చుకొని ప్రజలందరూ మరింత విజ్ఞానాన్ని నేర్చుకొని సాంకేతిపరంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జియో అందిస్తున్న సేవలను ఖమ్మం జిల్లా ప్రధాన కార్యాలయం మేనేజర్ వనమకిషోర్ పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ రామ సహాయం బాలకృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, కూసుమంచి జియో కార్యాలయం మేనేజర్ సాయి, సిబ్బంది హరీష్, మల్లికార్జున్ , ప్రదీప్ జియో డిస్ట్రిబ్యూటర్ సునీదా కిషోర్, భాను, జియో కస్టమర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మార్కెట్ చైర్మెన్‌గా మోత్కుపల్లి జ్యోతిప్రవీన్

- వైస్ చైర్మన్‌గా పోరెడ్డి శ్రీనివాస్



**ఆలేరు, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

ఆలేరు మార్కెట్ నూతన పాలక వర్గాన్ని నియమించినట్లు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు అందజేశారు. రాజాపేట మండలం, పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ చైర్మన్ గా, ఆలేరు పట్టణానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్ ను వైస్ చైర్మన్ గా నియమించారు. పాలకవర్గ సభ్యులుగా కోరుకొప్పుల కిష్టయ్య, కుండే సంపత్, పత్తి వెంకటేష్, గుంటి శ్రీశైలం, బుసాని వెంకటేష్, గొట్టపర్తి బాలరాజు, మర్ల నాగరాజు, చీర అగ్గిడి అశోక్, గుగులోతు మోతీరాం, సత్యనారాయణ, ఇల్లేందుల మల్లేష్ లను నియమించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సునీతా మహేందర్ రెడ్డి సారథ్యంలో ఆలేరు మార్కెట్ ను రైతులకు మరింత అందుబాటులో తీసుకొచ్చి, అభివృద్ధి చేయనున్నట్లు చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతిప్రవీన్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

- సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాయం : సబ్ రిజిస్ట్రార్



**ములుగు, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

మృతురాలి కుటుంబానికి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సాయం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన నేత సారమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా శుక్రవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివార్పించారు. ఆమె మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## చల్లూరు గ్రామానికి చెందిన 8 మంది వాసులకు జీవిత ఖైదు

**రాజాపేట, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

రాజాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్య కేసులో నింధుతులకు యావజ్జీవ కారాగార శిక్ష శుక్రవారం యదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి మారుతి దేవి విధించారు. కేసు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. రాజాపేట మండలం లోని చల్లూర్ లో తేదీ 01/04/2020 ఉదయం 8-30 గంటలకు నింధితులు

ఎ-1 చేట్కూరి ఆయిలయ్య తండ్రి మల్లయ్య,
ఎ-2 చేట్కూరి నర్సయ్య ఏ చిన్న నర్సయ్య తండ్రి మల్లయ్య,
ఎ-3 చేట్కూరి కుమార్ తండ్రి ఆయిలయ్య,
ఎ-4 చేట్కూరి యాదగిరి తండ్రి నర్సయ్య,
ఎ-5 చేట్కూరి స్వామి తండ్రి నర్సయ్య,
ఎ-6 చేట్కూరి అరుణ భర్త యాదగిరి,
ఎ-7 చేట్కూరి లక్ష్మి భర్త నర్సయ్య మరియు
ఎ-8 చేట్కూరి లక్ష్మి భర్త ఆయిలయ్య అనువారు,

చేట్కూరి ఆయిలయ్య తండ్రి నర్సయ్య చల్లూర్ గ్రామం అను వ్యక్తిని ఇంటి జాగా పంచాయతీ విషయంలో తీవ్రంగా కొట్టి హత్య చేసిన కేసులో నింధుతులు 8 మంధికి యావజ్జీవ కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూపాయలు రూ.4500/- జరిమాన విధిస్తూ మొదటి అధనపు జిల్లా న్యాయమూర్తి మారుతి దేవి తీర్పు వెల్లడించారు. ఈ కేసు పరిశోధన చేసి చార్జ్ షీట్ వేసిన అదికారి సిఐ. జి.నర్సయ్య, డిసిపి యాదాద్రి భువనగిరి రాజేష్ చంద్ర, ఏసిపి నరసింహారెడ్డి, సిఐ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిందితులకు శిక్ష పడేటట్లు చేశారని రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. కోర్ట్ డ్యూటి అదికారిగా శ్రీను వివహిస్తున్నట్లు చెప్పారు.



## ఐదవ రోజు ప్రత్యేక ఆకర్షణలో శ్రీ భద్రకాళీ అమ్మవారు



**వరంగల్, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో భూతల మణిద్వీపంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకాంభరీ నవరాత్రి మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. 5వ రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరన్న నివేదన నీరాజన మంత్రపుష్పములతో ముగిసింది. ఉదయం అమ్మవారిని కాళీ క్రమాన్ని అనుసరించి విరోధిని గాను షోడశీ క్రమాన్ని అనుసరించి వహ్నివాసిని అమ్మవారు రోగనాశనముచేసి భక్తులకు ఆయురారోగ్యాలు ప్రసాదించునని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈరోజు శుక్రవారం కూడా కావడంతో భక్తులు దేవాలయమునకు అమ్మవారి దర్శనమునకు పోటెత్తినారు. భక్తులకు కావలసిన మంచినీరు, ప్రసాదం తదితర ఏర్పాట్లు ఈవో శ్రీమతి శేషు భారతి పర్యవేక్షించారు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని సేవించారు.

## కేసీఆర్ కనుసన్నల్లోనే నకిలీ యూనివర్సిటీలకు అనుమతులు

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణ



**హైదరాబాద్, జూన్ 23 (తీన్మార్ న్యూస్):**

గత తొమ్మిది ఏళ్ళుగా కేసీఆర్ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనమైందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. గురునానక్ యూనివర్సిటీలో విద్యార్థులు,మరి తల్లిదండ్రుల ఆందోళన పై స్పందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే రాష్ట్రంలో నకిలీ యూనివర్సిటీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని విమర్శించారు. యూనివర్సిటీ ఛాన్సర్, రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ అనుమతి లేకుండానే గురునానాక్, శ్రీనిధి, కావేరీ, నిక్ మార్ ఇంజనీరింగ్ కాలేజీలు నకిలీ యూనివర్సిటీల పేరుతో గడిచిన విద్యాసంవత్సరం వేలాది మంది విద్యార్థులకు అడ్మీషన్లు ఇచ్చి ఘోరంగా మోసం చేయడం అన్యాయమన్నారు. నకిలీ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందిన వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.ఏ విద్యార్థుల ప్రాణాల త్యాగాలు, పోరాటాల వల్ల ఏర్పడ్డ తెలంగాణలో నేడు విద్యార్థి లోకానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రో. రవీందర్ గుప్తా లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడంటే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా మారిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఎన్ని కోట్లు కల్వకుంట్ల కుటుంబం చేతులు తాకితే వైస్ ఛాన్సలర్ పోస్టులు వస్తున్నాయో ఇక చెప్పనక్కర్లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, మహాత్మాగాంధీ, తెలంగాణ వంటి అనేక విశ్వవిద్యాలయాలను శిథిలావస్థకు చేర్చి, ప్రయివేట్ యూనివర్సిటీలు, నకిలీ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలియకుండ రాష్ట్రంలో నకిలీ యూనివర్సిటీలు వెలిశాయా.. అని ప్రశ్నించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఏం చేస్తున్నట్లని ప్రశ్నించిన ఆయన తక్షణమే విద్యాశాఖ మంత్రిని మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు ఇచ్చి,విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోసం చేసిన యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి,నకిలీ యూనివర్సిటీలను తక్షణమే మూసివేయాలి.

## ఆలేరు అభివృద్ధి కోసం కృషి

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి









**రాజాపేట, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

ఆలేరు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బేగంపేట, రేణిగుంట గ్రామాల మధ్య వాగుపై 9 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మాణం చేస్తున్న హై లెవెల్ బ్రిడ్జి, పారుపల్లి వాగు పై రూపాయలు 12 కోట్ల 60 లక్షల నిధులతో నిర్మాణం చేస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేణిగుంట గ్రామంలో ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, సర్పంచులు బూరుగు భాగ్యమ్మ నరసింహారెడ్డి, ఎడ్ల స్వరూప రామ్ రెడ్డి, ఎంపీటీసీలు లేగల శ్రీలత, రాపోలు కవిత తిరుపతిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకటరామిరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, మోత్కుపల్లి రవి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్ గౌడ్, గుర్రం నరసింహులు, పల్లె సంతోష్, కరాటే బాలు గౌడ్, దొంకిన మహేందర్ గౌడ్, పాండవుల బిక్షపతి, మోత్కుపల్లి బాలకృష్ణ, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## పీపుల్స్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం




**రాజాపేట, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నింటినీ ఎక్కువగా నిర్వహించినందుకు గాను పాఠశాలకు సుమారు 15 వేల విలువచేసే సౌండ్ సిస్టం ను రాజపేట మండలం, రఘునాథపురం ఉన్నత పాఠశాలకు శుక్రవారం బహుమతిగా ప్రధానం చేశారు. పీపుల్స్ ఫర్ ఇండియా ఉపాధ్యక్షులు అయిన అరవింద్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డికి బహుమతిని అందించారు. సామాజిక విలువల్ని, సేవా దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో పని చేస్తున్న పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ యొక్క సేవల్ని గాయం బాల్ రెడ్డి కొనియాడారు. ఉన్నతమైన విలువల్ని పాటిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి మండల విద్యాధికారి జంగిటి కృష్ణ అన్నారు. పిఎఫ్ఐ యొక్క లక్ష్యాలను అరవింద్ వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ కృష్ణ , పిఎఫ్ఐ పాఠశాల ఇంచార్జ్ బింగి భాస్కర్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, అరుణ కుమారి, కీసరి రమేష్, శ్రీనివాస చారి, నవమి నీరద, నాగలక్ష్మి, బాల భవాని, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఏసిబి దాడులు

**ఒంగోలు, జూన్ 23(తీన్మార్ న్యూస్):**

ఒంగోలు లో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెంచు ఆంజనేయులు గృహాలపై ఏసిబి సోదాలు జరిపింది. ఒంగోలు ,మేదరమెట్ల చీరాల ,గుంటూరు, చీరాల, దైవలరావూరు లలో ఆయన ఇళ్లపై ఏసీబీ దాడులు జరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారంతో ఏసీబీ తనిఖీలు జరిగాయి.

## బాలుడ్ని ఎత్తుకెళ్లిన చిరుత... కానీ సేఫ్

తిరుపతి, జూన్ 23(తీన్మార్ న్యూస్):

తిరుమల అలిపిరి నడక మార్గంలో చిరుత పులి హల్ చల్ చేసింది. ఏడవ మైలు వద్ద చిరుత ఐదేళ్ళ బాలుడిపై దాడి చేసి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. బాలుడితో పాటుగా ఉన్న బాలుడి తాత, భక్తులు కేకలు వేస్తూ అటవీ ప్రాంతంలో చిరుతను వెంబడించడంతో దాదాపు 150 మీటర్ల దూరంలో చిరుత బాలుడిని వదిలి వెళ్ళింది. ఐతే అటవీ ప్రాంతంలో ఏడుస్తున్న బాలుడిని గుర్తించిన అటవీ శాఖ ఉద్యోగి బాలుడిని సురక్షితంగా అటవీ ప్రాంతం నుండి బయటకు తీసుకొచ్చి టీటీడీ విజిలెన్స్, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. చిరుత దాడిలో బాలుడి తలకు, గుండె భాగంలో తీవ్రంగా గాయాలు అయ్యాయి.సమాచారం తెలుసుకున్న టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాలుడిని హుటాహుటిన 108 వాహనంలో తిరుపతిలోని చిన్న పిల్లల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరో వైపు చిరుత దాడి ఘటనలో గాయపడ్డ బాలుడిని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఆధోనికి చేందిన ఐదేళ్ళ బాలుడు కౌశిక్.. తన తల్లిదండ్రులు, తన తాతతో కలిసి అలిపిరి నడక మార్గంలో వెళ్తుండగా ఏడో మైలు వద్ద స్నాక్స్ తీసుకుంటున్న సమయంలో బాలుడిని చిరుత తీసుకెళ్ళిందని తెలిపారు. ఐతే అదే సమయంలో తిరుమలలో విధులు నిర్వర్తించే ఎస్పై రమేష్ తిరుమలకు వెళ్తుండగా ఘటన జరగడంతో భక్తులతో కలిసి బాలుడు ఆచూకీ కోసం అటవీ ప్రాంతం గాలించడం, బాలుడిని సురక్షితంగా తీసుకుని రావడం జరిగిందని, బాలుడి ప్రాణాలకు ఎటువంటి హానీ లేదని చెప్పారు. ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యులు బాలుడికి చికిత్స అందిస్తున్నారని, నడక మార్గంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాంమని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు.

## స్టార్ లింక్స్ వర్సెస్ రిలయన్స్

ముంబై, జూన్ 23(తీన్మార్ న్యూస్):

ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్, ఆసియాలో అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ పరస్పరం పోటీకి దిగనున్నారు! అత్యంత వేగంగా స్టార్ లింక్ సాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్‌ను భారత్‌కు పరిచయం చేయాలని మస్క్ తొందరపడుతున్నాడు. అయితే రిలయన్స్ జియోను నడిపిస్తున్న అంబానీ దానిని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని తెలిసింది.ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోదీ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్కడి బిజినెస్ టైకూన్స్‌తో సమావేశం అవుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌లో స్టార్ లింక్ సాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మస్క్ మంగళవారం ప్రకటించారు. అక్కడి గ్రామీణ ప్రాంతాలకు అత్యధిక వేగంగా ఇంటర్నెట్ అందించేందుకు ఇదెంతో ఉపయోగపడుతుందని నొక్కి చెప్పారు. అయితే లైసెన్సింగ్ ఫీజు తీసుకొని అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీనిని రిలయన్స్ జియో వ్యతిరేకిస్తోందని తెలిసింది. అలా చేస్తే కాంపిటీషన్ ఆరోగ్యకరంగా ఉండదని, భారత కంపెనీలు వెనకబడతాయని అంబానీ అంటున్నారు. కాబట్టి సాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయాలని సూచిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఎలన్ మస్క్ స్టార్ లింక్ సేవల్ని మొదలు పెట్టారు. ఇందుకోసం ఆ దేశాలు కేవలం లైసెన్సింగ్ ఫీజును వసూలు చేశాయి. సాటిలైట్ స్పెక్ట్రమ్ సహజ వనరు అని వేలం నిర్వహిస్తే జియోగ్రాఫికల్ రిస్ట్రిక్షన్స్‌తో సేవల ధరలు మరింత పెరుగుతాయని మస్క్ అంటున్నారు. దాంతో విదేశీ కంపెనీల డిమాండ్లకు తలొగ్గొద్దని అంబానీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏదేమైనా విదేశీ కంపెనీలు పోటీకి రాకుండా అడ్డుకోవాలని అనుకుంటున్నారు.ప్రస్తుతం రిలయన్స్ జియోకు 43.9 కోట్ల మంది టెలికాం యూజర్లు ఉన్నారు. కంపెనీ మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇక 80 లక్షల బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లతో 25 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది. భారత సాటిలైట్ స్పెక్ట్రమ్ వేలంపై పారిశ్రామిక వర్గాల నుంచి అభిప్రాయాలు కోరగా 64 మంది స్పందించారు. 48 మంది లైసెన్సింగ్, 12 మంది వేలానికి ఓటేశారు. మిగిలిన వాళ్లు తటస్థంగా ఉన్నారని తెలిసింది. సాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు స్టార్ లింక్‌తో పాటు అమెజాన్ వెబ్ సర్వీసెస్, వన్ వెబ్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.టెస్లా వ్యవస్థాపకుడు, సీఈఓ ఎలన్ మస్క్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధానిని ప్రశంసించారు. న్యూయార్క్‌లో ఆయనతో సమావేశం అయ్యాక మీడియాతో మాట్లాడారు. భారత ప్రధానికి దేశాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి టెస్లాను రమ్మని ఆహ్వానించారని అన్నారు.మోదీతో మీటింగ్ తర్వాత మాట్లాడిన ఎలన్ మస్క్... తాను మోదీకి అభిమానినని చెప్పారు. ప్రధాని మోదీతో సమావేశం చాలా ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగిందన్న మస్క్..త్వరలో భారత్ పర్యటనను రానున్నట్లు ప్రకటించారు. స్టార్ లింక్ ఇంటర్నెట్ ను ఇండియాకు తీసుకురావటం ద్వారా మారుమూల పల్లె ప్రాంతాలకు ఇంటర్నేట్ సేవలను అందించేందుకు అవకాశంపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు మస్క్ తెలిపారు.

## చిరుత దాడి..భయాందోళనలో భక్తులు

తిరుపతి, జూన్ 23(తీన్మార్ న్యూస్):

తిరుమలలో చిన్నారిపై చిరుత దాడి చేసింది.ఈ ఘటన అలిపిరి నడక మార్గలంలో చోటుచేసుకుంది.రాత్రి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఐదేళ్ల బాలు డు కౌశిక్పై చిరుత దాడి చేసింది.తన తాతతో కలిసి వెళ్తున్న సమయంలో బాలుడిపై ఈ దాడి జరిగిం ది.బా లుడిని నోట కరచు కుని పొదల్లోకి లాక్కెళ్లేందుకు చిరుత ప్రయత్నించగా, పక్కనే ఉన్న భక్తులు, పోలీసు లు గట్టిగా కేకులు వేస్తూ వెంట పడ్డారు. దీంతో చిరుత భయంతో బాలుడిని అక్కడే వదిలేసి వెళ్లింది. ఈ దాడి లో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు.ఆ వెంటనే భద్రతా సిబ్బంది బాలు డిని తిరుపతి స్విమ్స్కు తరలించారు. విషయం తెలుసుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి ఘటనాస్థలికి చేరుకున్నారు.దాడి జరి గిన ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని, బాలుడికి మెరు గైన చికిత్స అందించేలా చూస్తామని ఈవో వెల్లడించారు.అలిపిరి నడక మార్గంలో ఈ ఘట న చోటుచేసుకోవ డంతో భక్తులు ఒక్కసారిగా భయాం దోళనకు గురయ్యారు.

# డెంగ్యూతో కలకలం

హైదరాబాద్, జూన్ 23(తీన్మార్ న్యూస్):

నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి ముందే డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. హైదరాబాద్ మహా నగరంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 200 కేసులు నమోదుకాగా.. వీటిలో అత్యధికంగా హైదరాబాద్ నగరంలోనే నమోదయ్యాయి. డెంగ్యూ కేసుల ప్రాథమిక దశ మొదలుకావడం హైదరాబాద్ నగరవాసులు వణికిస్తోంది. వర్షాల కారణంగా మరో మూడు మాసాలకు డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరిగే అవకాశముందని వైద్య నిపుణులు అంచనావేస్తున్నారు.గత ఏడాది (2022) తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 8,756 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం కూడా అదే సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదుకావచ్చని వైద్య శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న డెంగ్యూ కేసుల్లో చాలా వరకు తేలికపాటి తీవ్రత కలిగినవిగా అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, ఫీవర్ ఆస్పత్రిలో కొన్ని కేసులు నిర్ధారణకాగా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా కేసులు నమోదవుతున్నాయి. వర్షాలు మొదలుకావడంతో ముందు ముందు డెంగ్యూ కేసుల సంఖ్య హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనావేస్తున్నారురాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో డెంగ్యూ రోగులు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. హైదరాబాద్‌తో పాటు భద్రాచలం, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, ఖమ్మం, వరంగల్ వంటి ప్రాంతాల్లో ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. డెంగ్యూ వ్యాధితో వారు స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. అయితే ఇది డెంగ్యూ ప్రారంభ దశ మాత్రమేనని.. జూలైలో కేసులు పెరుగుతాయని వైద్య నిపుణులు, అధికారులు అంచనావేస్తున్నారు.దాదాపు 5% డెంగ్యూ రోగుల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా కనిపిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ దోమలు 200 మీటర్ల పరిధిలో ఉండి వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. తమ కుటుంబీకులు, స్థానికులు ఎవరికైనా డెంగ్యూ సోకితే.. ప్రజలు తప్పనిసరిగా మున్సిపల్ కార్పొరేషన్‌ను సంప్రదించి డెంగ్యూ కేసులకు సంబంధించి సమాచారం ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ కేసులు పెరుగుతుండటంతో దీన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన మందులతో పాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్సకు అవసరమైన ఇతర లాజిస్టిక్స్‌ను రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు సమకూర్చుతున్నట్లు అధికారులు తెలిపారు. డెంగ్యూ కేసుల పట్ల ఆందోళన అవసరం లేదని, దీని కట్టడికి అవసరమైన పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రైతు బంధు ప్రాసెస్ ..ఇలా

నల్గొండ, జూన్ 23(తీన్మార్ న్యూస్):

రైతుబంధుకు సంబంధించి మరో అప్డేట్ ఇచ్చింది వ్యవసాయశాఖ. ఇప్పటివరకు రైతుబంధు డబ్బులు రాని వారు కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.వానకాలం పంట పెట్టుబడి రైతుబంధు నిధులను జూన్ 26 నుంచి విడుదల చేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. రైతులకు ఎప్పటిలాగే నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. ఇదిలా ఉంటే... ఇప్పటివరకు రైతుబంధు డబ్బులు రానివారికి గుడ్ న్యూస్ చెప్పింది వ్యవసాయ శాఖ. కొత్తగా దరఖాస్తులు స్వీరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి తాజాగా ప్రకటన విడుదల చేసింది.కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ వచ్చిన రైతులకు ఈ వానాకాలం సీజన్‌లో రైతుబంధుకు అవకాశం కల్పించింది వ్యవసాయ శాఖ. జూన్ 16 నాటికి పాస్ బుక్ వచ్చిన ప్రతీ రైతుకు రైతుబంధు పెట్టుబడి సాయాన్ని అందిచనుంది. ఈ పథకం కింద సాయం పొందడానికి కొత్త పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్సు కాపీలను స్థానిక ఏఈవోలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారులకు మొదటగా డబ్బులు జమ అయిన తర్వాత?. కొత్తవారికి ఆ తర్వాత జమ చేయనున్నారు. సీసీఎల్ఏ డేటా ఆధారంగా రైతులను గుర్తించి?. రైతబంధు నిధులను ఇవ్వనున్నారు.బ్యాంక్ ఖాతాల మార్చుకోవాలనుకునే వారికి కూడా కీలక అప్డేట్ ఇచ్చింది వ్యవసాయశాఖ. ఇందుకు సంబంధించి తాజాగా ప్రకటన విడుదల చేసింది.

-వానాకాలం -2023 రైతు బంధు గూర్చి ఎవరైనా లోన్ అకౌంట్ లేదా ఇతర కారణాలు కలిగి అకౌంట్ మార్చుకోవడానికి జూన్ 21 సాయంత్రం వరకు అవకాశం కలదు.

– అకౌంట్ మార్చుకునే రైతులు తమ కొత్త అకౌంట్ పాస్ బుక్ జీరాక్స్ లను స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాల్సి ఉంటుంది.

–రైతుబంధు కొత్త రైతుల దరఖాస్తు – చివరి తేదీల వివరాలను వ్యవసాయశాఖ నుంచి మార్గదర్శకాలు వచ్చిన తర్వాత తేలియజేయనున్నారు.

– జూన్ 26 వ తారీఖు నుండి గతంలో రైతు బంధు అందుకున్న రైతులకు రైతు బంధు నిధులు జమ కావడం ప్రారంభం అవుతాయి.

– కొత్త రైతులకు గైడ్ లైన్స్ వచ్చిన తర్వాత బ్యాంక్ వివరాలు నమోదు చేసిన తదుపరి చివరిలో జమ అవుతాయి.

రైతు బంధు పథకం కింద ప్రతీ ఎకరానికి వానాకాలం, యాసంగి సీజన్లో రూ.5 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ సీజన్‌లో కూడా ఎకరాకు రూ. 5 వేల చొప్పున పంట పెట్టుబడి సాయాన్ని దాదాపు 65 లక్షల మంది లబ్ధిదారులకు అందించేందుకు రూ. 7,400 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తోంది. అయితే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. త్వరలోనే పోడు భూముల పట్టాలను పంపిణీ చేయనుంది సర్కార్. వారికి కూడా ఇదే ఏడాది నుంచే రైతు బంధు పథకాన్ని వర్తింపజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతుబంధు లబ్ధిదారుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. మరోవైపు పోడు భూముల పట్టాలు పొందే ప్రతి లబ్ధిదారుడి పేరుతో ప్రభుత్వమే బ్యాంకు ఖాతాను తెరిపించనుంది. సంబంధిత రైతు బ్యాంకు ఖాతా నంబర్, బ్యాంకు ఐఎఫ్ఎస్‌సీ కోడ్, లబ్ధిదారుడి మొబైల్ నంబర్ తదితర వివరాలను అప్‌లోడ్ చే సేందుకు సిద్ధంగా ఉంచుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సిబ్బంది పోడు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు తెరిచేపనిలో పడ్డారు.

# గ్రూప్ 1 పై అశ్రద్ధ ఎందుకు.. హైకోర్టు ప్రశ్న

హైదరాబాద్, జూన్ 23(తీన్మార్ న్యూస్):

గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అభ్యర్థుల బయోమెట్రిక్ సేకరించకపోవడం, ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్, ఫొటో లేకపోవడం అనుమానాస్పదంగా ఉందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్ నంబర్, ఫొటో ఎందుకు లేవని, అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు సేకరించలేదని టీఎస్‌పీఎస్సీని హైకోర్టు ప్రశ్నించింది. అక్టోబరులో చేసినవన్నీ రెండోసారి ఎందుకు చేయలేదు, పరీక్షల్లో అక్రమాల నిరోధించడంలో కీలకమైన అంశాలను ఎందుకు విస్మరించారని ధర్మాసనం అడిగింది.పరీక్షల ఏర్పాట్లు ఎలా చేయాలన్నది టీఎస్‌పీఎస్సీ విచక్షణ అధికారమన్న కమిషన్ తరఫు న్యాయవాది.. బయోమెట్రిక్, ఓఎంఆర్‌పై ఫొటోకు సుమారు రూ.1.50 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. పరీక్షల ఏర్పాటు ఎలా చేయాలన్నది టీఎస్‌పీఎస్సీ విచక్షణాధికారమని కోర్టుకు వివరించారు. అనుభవం, నైపుణ్యంతో కమిషన్ తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను దాదాపు 3.80 లక్షల మంది అభ్యర్థులు రాయగా, అందులో కేవలం ముగ్గురు మాత్రమే పిటిషన్ వేశారని, మిగతా వారెవరూ అభ్యంతరాలు చెప్పలేదని టీఎస్‌పీఎస్సీ వాదించింది. పరీక్షలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు జరిగాయని, ఆధార్, పాన్ వంటి గుర్తింపు కార్డుల ద్వారా ఇన్విజిలేటర్లు అభ్యర్థులను ధ్రువీకరించుకొని పరీక్షను నిర్వహించారని కోర్టుకు టీఎస్‌పీఎస్‌సీ వివరించింది.పరీక్ష నిర్వహణ విషయంలో ఖర్చులు ముఖ్యం కాదని, పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు తగిన ఏర్పాట్లు చేయడం టీఎస్‌పీఎస్సీ బాధ్యత అని ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణకోసం అభ్యర్థుల నుంచి ఫీజు తీసుకున్నారు కదా? అని ప్రశ్నించింది. పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ఒకరి బదులు మరొకరు రాయకుండా ఉండేందుకు బయోమెట్రిక్, ఫోటో, హాల్‌టికెట్ నెంబర్ వంటి కీలక అంశాలు అవసరం కదా అని పేర్కొంది. అలాంటి వాటిని విస్మరిస్తే ఎలాని పేర్కొంది. వీటన్నింటిపై 3 వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని టీఎస్‌పీఎస్సీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.తెలంగాణలో జూన్ 11న నిర్వహించిన 'గ్రూప్–1' ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించేలా ఆదేశించాలంటూ బుధవారం (జూన్ 21) హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఆదిలాబాద్‌కు చెందిన బి.ప్రశాంత్ మరో ఇద్దరు అభ్యర్థులు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం(జూన్ 22) విచారణ జరిగే అవకాశం ఉంది. గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు గతంలోనే నిరాకరించిన సంగతి తెలిసిందే. తాజాగా పరీక్ష ముగిసిన తర్వాత తొలిసారి పిటిషన్ నమోదైంది."అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకుండా జూన్ 11న పరీక్షలు నిర్వహించారు. ఓఎంఆర్ షీట్‌లో హాల్‌టికెట్ నంబరు కూడా లేదు. అలాంటి ఓఎంఆర్ షీట్ ఎవరికి ఏది ఇచ్చారో గుర్తించడం కష్టం. వాటిని తారుమారు చేయడానికి ఆస్కారాలున్నాయి. పరీక్షల నిర్వహణలో అనుసరించిన విధానం సరిగాలేదు. గతంలో ప్రశ్న పత్రాలు లీకై రద్దవగా మరోసారి ఏదో నిర్వహించాలన్నట్లుగా నిర్వహించడం సరికాదు. పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ జూన్ 13న వినతి పత్రం ఇచ్చినా టీఎస్‌పీఎస్సీ కనీసం సమాధానం ఇవ్వలేదు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. తెలంగాణలో గ్రూప్–1 పోస్టుల భర్తీకి జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రూప–1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 15 నిమిషాల ముందునుంచే పరీక్ష కేంద్రాల వద్ద గేట్లు మూసివేశారు. పరీక్షకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను తిరిగి వెనక్కి పంపారు.ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61.16 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్–1 పోస్టుల భర్తీకి మొత్తం 3.80 లక్షల మందికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్రంలో 501 గ్రూప్–1 పోస్టుల భర్తీకి జూన్ 11న మొత్తం 994 పరీక్ష కేంద్రాల్లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ప్రశ్న పత్రం లీకేజీ కారణంగా గతేడాది అక్టోబర్ 16న జరిగిన గ్రూప్–1 పరీక్షను రద్దు చేయడంతో మళ్లీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్ష కోసం 994 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన లోటుపాట్లు, గందరగోళం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఫైర్ మెన్ దుర్మరణం

నంద్యాల, జూన్ 23(తీన్మార్ న్యూస్):

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని బత్తలూరు నల్లగట్ల గ్రామాల నడుమ జాతీయ రహదారిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల పట్టణంలోని అగ్నిమాపక శాఖలో ఫైర్ మెన్ గా పనిచేస్తున్న పగడాల సజీవ రాయుడు దుర్మరణం పాలయ్యారు నంద్యాల నుండి ఆళ్లగడ్డ కు ఆయన బైక్ పై వస్తున్నగా గుర్తుకు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## దిగొస్తున్న బంగారం ధరలు

ముంబై, జూన్ 23(తీన్మార్ న్యూస్):

మీరు గోల్డ్ ఇప్పుడు కొనాలనుకుంటున్నారా? అయితే సరైన సమయమే.. ఇటీవల రికార్డు స్థాయిలకు చేరిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు వరుసగా తగ్గుకుంటూ వస్తున్నాయి. మళ్లీ సామాన్యులు కొనేందుకు అందుబాటులోకి వస్తున్నాయి. అంతర్జాతీయంగా వడ్డీ రేట్లు గరిష్ట స్థాయిలో ఉండటం.. యూఎస్ ఫెడ్ కూడా ఈ ఏడాది మరో రెండు సార్లు వడ్డీ రేట్లను పెంచుతామని సంకేతాలు ఇవ్వడం కారణంగా అక్కడ బాండ్ ఈల్డ్స్, డాలర్‌కు గిరాకీ పెరిగి బంగారం విలువ పడిపోతుంది. ఇది రానున్న రోజుల్లో మరింత కిందికి చేరే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 1915 డాలర్లకు దిగొచ్చింది. ఇక వెండి కూడా భారీగా పడిపోయింది. కొద్దిరోజుల కిందటి వరకు 25 డాలర్ల పైన ట్రేడ్ కాగా.. ఇప్పుడు స్పాట్ సిల్వర్ ఔన్సుకు 22.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది.ఇంటర్నేషనల్ మార్కెట్లో గోల్డ్ రేట్లు పడుతున్న క్రమంలోనే దేశీయంగా కూడా భారీగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బంగారం ధర వరుసగా పడుతుంది. ఇవాళ 22 క్యారెట్లకు చెందిన బంగారం రేటు రూ. 200 పడిపోయి ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 54,500 వద్ద కొనసాగుతోంది. మరోవైపు 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.220 పడిపోయి 10 గ్రాములకు రూ. 59,450 మార్కుకు చేరింది. వరుసగా 6 రోజులుగా బంగారం ధర పెరగలేదు. ఈ క్రమంలో సుమారు రూ.700 వరకు రేటు తగ్గింది.హైదరాబాద్‌తో పాటే దిల్లీ మార్కెట్లో కూడా బంగారం రేటు దిగొచ్చింది. ఇక్కడ 22 క్యారెట్లకు చెందిన తులం బంగారం ధర రూ.200 తగ్గి ప్రస్తుతం 10 గ్రాములకు రూ.54,650 వద్ద ట్రేడవుతోంది. మరోవైపు 24 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ.220 పడిపోగా తులానికి ఇప్పుడు రూ.59,600 వద్ద ఉందిఇక వెండి రేట్ల పరంగా చూస్తే దిల్లీలో రెండు రోజుల వ్యవధిలో రూ.2000 పతనమైంది. వరుసగా రూ.1000 చొప్పున తగ్గింది. దీంతో కేజీ సిల్వర్ రేటు దేశ రాజధానిలో రూ. 72000 వద్ద ఉంది. ఇక హైదరాబాద్‌లో తాజాగా కిలో వెండి ధర రూ.1500 పడిపోయింది. 3 రోజుల్లోనే ఏకంగా రూ.4000 పడిపోవడం విశేషం. దీంతో ఇప్పుడు హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రేటు రూ.75000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం, వెండి ధరలు ప్రాంతాలను బట్టి హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. స్థానిక పన్నుల్లో మార్పులు ఇందుకు కారణంగా చెప్పొచ్చు

## రోడ్డు ప్రమదంలో ఇద్దరు మృతి..ఒకరికి తీవ్ర గాయాలు

విశాఖపట్నం, జూన్ 23(తీన్మార్ న్యూస్):

కూర్మన్నపాలెం ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని బొలెరో వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందారు. మరొకిరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరంతా షీలా నగర్ స్పీడ్ వైస్ లాజిక్ స్టిక్స్ లో పనిచేస్తున్నారు. అచ్చుతాపురం లో అభిజిత్ ఫైర్ ఎలాసిస్ కార్పొరేషన్ లోడింగ్ లో రిపేర్ చేయడానికి 11 గంటల ప్రాంతంలో ఐదుగురు వెళ్లారు. తిరిగి వస్తుండగా అతివేగంగా బొలెరో వాహనము లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో అక్కకక్కడే ఇద్దరు మృతి చెందారు. మృతులు సునీల్ గిరి (20), సాంగ్ వాజ్ ( 20). మహమ్మద్ రాజు ఖాన్ తీవ్రగాయాలు అయ్యాయి. నజరుద్దీన్, ప్రమోద్ పాండేలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరందరూ హెచ్పీసీఎల్ కాంట్రాక్ట్ కార్మికులే బీహార్ చెందినవారు.

# ఇంద్రసేన్... కనిపించరేమి...

హైదరాబాద్, జూన్ 23(తీన్మార్ న్యూస్):

నల్లు ఇంద్రసేనారెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీలో ఓ వెలుగు వెలిగిన నాయకుడు. అప్పట్లో వేళ్లమీద లెక్కపెట్టే బీజేపీ నేతల్లో ఒకరు. గతంలో బీజేపీకి రాష్ట్ర చీఫ్‌గానూ పనిచేశారు ఇంద్రసేనారెడ్డి. ప్రస్తుతం బీజేపీలో ఇతర పార్టీల నాయకుల చేరికలకు సంబంధించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నారు. ఇంద్రసేనారెడ్డితోపాటు ఆ కమిటీలో ఏడుగురు పార్టీ నేతలు సభ్యులు. తెలంగాణలో బీజేపీలో ఎవరైనా చేరాలి అని అనుకుంటే ఈ కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది. వచ్చేవారి వల్ల పార్టీకి ఏ మేరకు లాభం.. వాళ్ల బ్యాక్‌గ్రౌండ్.. తదితర అంశాలను వాకబు చేయాల్సిన బాధ్యత ఈ కమిటీదే. ఈ విషయాలలో ఇంద్రసేనారెడ్డి నిక్కచ్చిగా ఉంటారు.. బీజేపీ లైన్‌లో ఆలోచిస్తారు.. ఆయన ఒకే అంటే పార్టీలో ఇంకేవరూ ఊహూ అనబోరని లెక్కలేసుకున్నారు కమలనాథులు. కానీ.. సీన్ రివర్స్. ఆ క్రమంలోనే కాషాయ శిబిరంలో చర్చల్లోకి వస్తున్నారు ఇంద్రసేనారెడ్డి.చేరికల కమిటీ వేసి నెలలు గడుస్తున్నా.. ఇంద్రాసేనారెడ్డి అండ్ బ్యాచ్ చేసింది ఏంటి అంటే..? ఏమీ లేదని చెవులు కొరుక్కుంటున్నారట పార్టీ నేతలు. అయితే ఇంద్రాసేనారెడ్డికి పని అప్పగిస్తే ఖాళీగా ఉండబోరని పార్టీ నేతల అభిప్రాయం. ఆ మేరకు కొంత వర్కవుట్ చేశారని టాక్. బీజేపీలో చేరేవారు ఎవరు? అనే దానిపై ఒక జాబితా సిద్ధం చేశారట. ఆ లిస్ట్‌ను పార్టీ పెద్దల ముందు పెట్టినట్టు తెలుస్తోంది. కానీ.. ఆ పేర్లపై పార్టీలోని కీలక నేతలు పెదవి విరిచినట్టు సమాచారం. కొందరికి ఆ జాబితాలోని పేర్లు నచ్చలేదట. ఒకసారి బీజేపీలోకి వచ్చి వెళ్లిన వారి పేర్లు ఉండటంతో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయట. ఆ విషయంలో తన స్టాండ్‌ను గట్టిగా వినిపించారట ఇంద్రసేనారెడ్డి.బీజేపీలో చేరికలపై జరిగిన వాదోపవాదాలు నేతల మధ్య హీట్ రాజేసినట్టు తెలుస్తోంది. పార్టీ నేతల అభ్యంతరాలను చూసిన తర్వాత.. ఇలా అయితే బీజేపీలో చేరేవారు ఎవరుంటారు అనే ఫీలింగ్‌లో ఇంద్రాసేనారెడ్డి ఉన్నారట. ఈ విషయంలో ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోతే తమ కమిటీ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారట. కత్తి డాలు లేని ఈ బాధ్యతలు తనకెందుకు.. వద్దు అని ముఖం మీదే చెప్పేశారట ఇంద్రసేనారెడ్డి. బీజేపీలో చేరేందుకు తన దగ్గరికి వచ్చే నేతలకు ఏం చెప్పాలో తెలియక సతమతం అవుతున్నట్టు తెలుస్తోంది. జిల్లా నాయకులు వచ్చి ఫలానావాళ్లు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెబితే.. తెగ ఇబ్బంది పడుతున్నారట. ప్రస్తుత పరిస్థితుల్లో చేరికల కమిటీకి ఛైర్మన్‌గా కొనసాగితే.. ఉన్న గౌరవం పోతుందనే ఆందోళనలో ఉన్నారట ఇంద్రసేనారెడ్డి. రాజకీయంగా బదనాం అయిపోతామని టెన్షన్ పడుతున్నారట. మరి.. సీనియర్ బీజేపీ నేత లేవనెత్తిన అంశాలపై పార్టీ పెద్దలు పునారాలోచన చేస్తారో లేక ఇంద్రసేనారెడ్డే తప్పుకొంటారో చూడాలి.

# ములుగు కోసం మాస్టర్ ప్లాన్

వరంగల్, జూన్ 23(తీన్మార్ న్యూస్):

ములుగు నియోజకవర్గంపై టీఆర్ఎస్ అధిష్ఠానం పట్టు సాధించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టిందా.? వచ్చే ఎన్నికల నాటికి పరిస్థి తులను తమకు అనుకూలంగా మల్చుకోవడానికి ఇప్పటి నుంచే పని మొదలు పెట్టాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భావిస్తున్నారా..? ఏజె న్సీ నియోజకవర్గంలో బలమైన నాయకురాలిగా ఉన్న కాంగ్రెస్ జాతీయ నాయకురాలు, ఎమ్మెల్యే సీతక్కను ఎదుర్కొవడానికి అంతే బలమైన నాయ కత్వ పటిమ కలిగిన, కోయ సామాజికవర్గం నేత కోసం సైలెంట్‌గా ఆరా తీస్తోందా..? అంటే టీఆర్ఎస్ వర్గాల నుంచి అవుననే సమాధానం వస్తోంది. పూర్తి ఏజెన్సీ నియోజకవర్గంగా ఉన్న ములుగులో ఎమ్మెల్యే సీతక్కకు తిరుగులేని అభిమానం ఉందన్నది వాస్తవం. ఈ విషయాన్ని టీఆర్ఎస్ పార్టీ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. అయితే రాజకీయంగా ఎదుర్కొవడానికి తాము సిద్ధంగా ఉన్నామని కూడా స్పష్టం చేస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులు కూడా పార్టీ విజయానికి ఖచ్చితంగా దోహదం చేస్తాయన్న నమ్మకాన్ని వెలువరుస్తున్నారు. ఇందుకు మెజార్టీ జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోడమే నిదర్శనమని గుర్తుచేస్తున్నారు. అయితే జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న సత్యవతి రాథోడ్ ములుగు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. అయితే అందుకు ఆమె సిద్ధంగా లేరన్న విషయం ఆమె సన్నిహితుల ద్వారా తెలిపోయినట్లు సమాచారం. మహబూబాబాద్, డోర్నకల్ రెండు నియోజకవర్గాల్లో ఏదైనా ఒక స్థానం నుంచి ఆమె టికెట్ ఆశిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇక ములుగు జిల్లా వాస్తవ్యుడైన మాజీ ఎంపీ సీతారాం నాయక్‌కు కూడా అవకాశం ఉన్నా కనీస ప్రయత్నం చేయడం లేదన్న అభిప్రాయం టీఆర్ఎస్ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఇద్దరి నేతలు మౌనం దాల్చుతుండటంతోనే ఆశావహులు తమ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం.ములుగు నియోజకవర్గంపై ఇప్పటికే పీకే టీం సమర్పించిన సర్వేలో పార్టీకి ఎదురీతేనని తేలినట్లు సమాచారం. అయితే పార్టీ శ్రేణులు, గ్రామస్థాయిలో క్యాడర్ చాలా బలంగా ఉందని నివేదించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ము లుగు నియోజకవర్గంపై ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్య ంలో ములుగు నియోజకవర్గం నేతల్లో పార్టీ టికెట్‌పై ఆసక్తి, ఆశలు పెట్టుకున్నవారి పేర్లను కేటీఆర్ పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆశవహుల్లో ప్రముఖంగా టీఆర్ఎస్ పార్టీ తాడ్వాయి జడ్పీటీసీ బడె నాగజ్యోతి, ములుగు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి అల్లం అప్పయ్యతోపాటు మునిసిపల్ శాఖలో ఉద్యోగిగా ఉన్న భూక్య దేవ్‌సి ంగ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండటం గమనార్హంములుగు నియోజ కవర్గంలో ఆదివాసీ ఓటర్లే అధికంగా ఉండటంతో ఆ సామాజిక వర్గం నేతలకే టికెట్లు దక్కే అవకాశం ఉన్నట్లుగా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 1998 నుంచి అల్లం అప్పయ్య వైద్య అధికారిగా ఉంటున్నారు. ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ ఏరియాల్లో ఆయన పనిచేయగా ఎక్కువ కాలం మాత్రం ములుగు ప్రాంతంలోనే పనిచేశారు. ఆయన వాస్తవ్యం కూడా ములుగు మండలం అక్కంపేట కావడం గమనార్హం. కోయ సామాజిక వర్గానికి చెందిన అల్లం అప్పయ్య కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్కకు దూరపు బంధువు కూడా. జిల్లాలో సుదీర్ఘకాలం పాటు వైద్యాధికారిగా పనిచేయడంతో ఆయనకు నేరుగా చాలా మంది ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అవకాశం వస్తే టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగాలని పావులు కదుపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం పెద్దలను కూడా కలిసినట్లుగా సమాచారం అందుతోంది. ఇక బడే నాగజ్యోతి తాడ్వాయి జడ్పీటీసీగా ఉన్నారు. ఆమె గతంలో సర్పంచ్‌గా కూడా పనిచేశారు. ఉన్నత విద్యావంతురాలు కావడంతో పార్టీ విధానాలపై మాట్లాడుతూ జనాకర్షణ కలిగిన నేతగా ఎదిగారు. ఆదివాసీ మహిళగా సీతక్క సరైన పోటీ ఇవ్వగలిగిన నేతగా ఆమె అనుచరులు చెప్పుకుంటున్నారు. 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి, మాజీమంత్రి చందులాల్ సీతక్క చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం కొద్ది నెలలకు ఆయన తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో కన్ను మూశారు. నాటి నుంచి నేటి వరకు ములుగు నియోజకవర్గం బాధ్యతలను టీఆర్ఎస్ పార్టీ ఎవరికి అప్పగించలేదు. ములుగు నియోజకవర్గంలో కారు జోరుకు అధిష్ఠానమే అసబద్ధమైన నిర్ణయాలతో ఆగిపోయేలా చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌కే జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలను కూడా అప్పగించడాన్ని కొంతమంది గిరిజన నేతలు తప్పుబడుతున్నారు. పార్టీ ఏ కోణంలో ఈ నిర్ణయం తీసుకుంది తెలియదు గానీ కోయ, గిరిజన సామాజిక వర్గం నేతల్లో ఒకరికి ఈ పదవి అప్పగిస్తే పార్టీకి రాజకీయంగా లాభదాయకంగా ఉండేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గం నేత జగదీశ్‌కు ఇవ్వడం ద్వారా పార్టీకి పెద్దగా లాభదాయకం చేయలేకపోయిందని నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పల్నాడులో జాన్ బీ శపథం

గుంటూరు, జూన్ 23(తీన్మార్ న్యూస్):

అది పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట. పల్నాడు పగ, ప్రతీకారాలకు పెట్టింది పేరు. ఒక్కసారి శపథం చేశారంటే.. ఆ మాటకు కట్టుబడి ఉంటారంతే.. అలా జరిగిందే ఈ ఘటన.. ఓ మహిళ శపథం చేసి మరి ప్రతీకారం తీర్చుకుంది. నర్సరావుపేట పట్టణంలోని ఎస్ ఆర్ కే టీ కాలనీలో జాన్‌బీ అనే మహిళ నివసిస్తుండేది. అదే కాలనీలో ఉండే బాజీతో వివాహేతర సంబంధం ఉంది. బాజీ పై రౌడీ షీట్ ఉంది. ఈ వివాహేతర సంబంధం ఉందని తెలుసుకున్న జాన్‌బీ కొడుకు సుభానికి తెలిసింది. దీంతో బాజీ ఆస్తిలో వాటా కావాలంటూ సుభానీ వేధించడం మొదలు పెట్టాడు. వేధింపులు తట్టుకోలేని బాజీ ఒకరోజు సుభానీకి మద్యం పోయించి హత్య చేశాడు. పాల వ్యానులో మృతదేహాన్ని పడేశాడు. ఈ విషయం తెలుసుకున్న జాన్ బీ.. బాజీతో గొడవ పడింది. తన కొడుకు అడ్రస్ చెప్పాలంటూ గట్టిగా ప్రశ్నించింది. దీంతో బాజీ సుభానీని చంపినట్లు ఒప్పుకొని మృతదేహాన్ని చూపించాడు. కొడుకు మృతదేహాన్ని చూసిన జాన్ బి కన్నీరు మున్నీరుగా విలపించింది. అదే కొడుకు మృతదేహం వద్ద తన కొడుకును చంపిన వారినందరినీ చంపి తీరుతానని శపథం చేసింది. అప్పటినుంచి తన పగ తీర్చుకునే పనిలో పడింది. ఎనిమిది నెలల కిందట సుభాని హత్య కేసులో బాజీకి సహకరించిన అల్లా కాశీంను తన అనుచరులతో కలిసి హత్య చేసింది. ఈ కేసులో ఆరు నెలల పాటు జైల్లో గడిపివచ్చింది. అనంతరం తన కొడుకును పొట్టన పెట్టుకున్న బాజీని హత్య చేసేందుకు సిద్ధమైంది. నిన్న ఒంటరిగా దొరికిన బాజీ కళ్ళలో కారం కొట్టి మరీ చంపేశారు. అంతేకాకుండా మృతదేహాన్ని దహనం చేసేందుకు ప్రయత్నించారు. స్థానికులు గమనించడంతో మృతదేహంపై మట్టి పోసి అక్కడ నుండి జారుకున్నారు. రౌడీ షీటర్ బాజీ హత్యతో రంగంలోకి దిగిన పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# ఆ 18 మంది ఎవరు...

విజయవాడ, జూన్ 23(తీన్మార్ న్యూస్):

వీరి వీరి గుమ్మడి పండు.. ఆ 18 మంది ఎమ్మెల్యేల పేర్లేమి? ఏపీ అంతటా ఇప్పుడిదే చర్చ. సొంత పార్టీలో 18మంది శాసన సభ్యులకు ముఖ్యమంత్రి జగన్ స్వీట్ వార్నింగ్‌తో పాటు డెడ్ లైన్ విధించారు. పని తీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఇందుకోసం అక్టోబర్ వరకు సమయం ఇచ్చారు. అప్పటికీ మార్పు లేకుటే సీట్లు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఆ ఎమ్మెల్యేల్లో టికెట్ భయం పట్టుకుంది. 18మంది ఎమ్మెల్యేల పనితీరు బాలేదు.. ఇది సర్వే రిపోర్ట్ సారాంశం. ఆ 18మందితో.. విడివిడిగా త్వరలో వన్ టు వన్ భేటీ ఉంటుందని స్పష్టం చేశారు సీఎం జగన్. దీంతో తాడేపల్లికి ఎవరెవరికి ఎప్పుడు పిలుపు వస్తుందన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. సర్వేల్లో వాళ్లపై ఉన్న నెగెటివ్ పాయింట్స్‌పై రకరకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే రిపోర్ట్‌లో ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యక్తమైన అభిప్రాయాలను చూస్తే. కొందరు గడప గడపకి వెళ్లడం లేదు.. సచివాలయాల వైపు చూడటం లేదు.. పింఛన్లు, రేషన్ కార్డులపై సమీక్ష కూడా చేయడం లేదు. ఎండల్ని సాకుగా చూపి.. తప్పించుకుంటున్నారు. దీంతో అక్టోబర్ నాటికి పనితీరు మారాలని.. గ్రాఫ్ పెంచుకోకుంటే నో టికెట్ అని సీఎం స్పష్టం చేశారు. అందరూ ఆత్మీయులే. మొదటి నుంచి పార్టీలో ఉన్నారు. ఎవర్నీ వదులుకోవడం ఇష్టం లేదు. కడవరకూ ఉండాలన్నదే ఆశ. కానీ.. కట్టు దాటినా.. గీత తప్పినా పరిస్థితులు తన చేతిలో ఉండవని కూల్‌గా.. స్వీట్ వార్నింగ్ ఇచ్చారు సీఎం జగన్. ఫైనల్‌గా ఆ 18 మంది ఎమ్మెల్యేలను హెచ్చరించినట్టు క్లియర్ కట్‌గా అర్థమవుతోంది. ఫైనల్‌గా ఆ 18మంది ఎమ్మెల్యేలను టికెట్ టెన్షన్ వెంటాడుతున్నట్టు తెలుస్తోంది.

# ఏపీలో జులై 1 నుంచి సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు

అమరావతి, జూన్ 23(తీన్మార్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జులై 1 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపులలో 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని నిర్ణయించింది. ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 'జగనన్నకు చెబుదాం'కు అనుబంధంగా సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ క్యాంపుల ఏర్పాటుకు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 24 నుంచి వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజేస్తారు. వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టులకు వేరువేరు డెస్క్‌లను ఏర్పాటు చేస్తారు. అయితే, మ్యుటేషన్ ఆఫ్ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి పాస్ పుస్తకాల జారీకి స్టాట్యుటరీ చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# కష్టాల్లో కౌలు రైతులు

ఆదిలాబాద్, జూన్ 23(తీన్మార్ న్యూస్):

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రభుత్వం చెప్పే నియంత్రిత సాగుతో కౌలు రైతులకు కొత్త చిక్కులు రాబోతున్నాయి. ఇప్పటివరకు కౌలు రైతులు వేలకు వేలు చెల్లించి కౌలుకు తీసుకున్న భూమిలో తమకు నచ్చిన, గిట్టుబాటు అయ్యే పంటలు వేసేవారు. కాని ఇక నుంచి భూమి యజమాని చెప్పిన పంటలే వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేకుంటే రైతుబంధు రాదనే భయంతో కౌలుకు భూమిని యజమానులు ఇవ్వరు. భూమి యజమాని చెప్పిన విధంగానే అయిష్టంగా సాగు చేసే పరిస్థితి ఏర్పడిందిప్ర భుత్వం వారి సంక్షేమం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశ పెట్టడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం కూడా వారికి వర్తించదు. కనీసం రుణ అర్హత కార్డులు కూడా లేక కౌలు రైతులు అప్పుల కోసం తిప్పలు పడుతున్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో ఎక్కువ వడ్డీకి అప్పులు చేస్తున్నారు. ప్రకృతి వైపరిత్యాలతో పంట నష్టపోతే పరిహారం భూయజమానికే వస్తుంది. దీంతో కౌలు రైతు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నాడు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం నియంత్రిత సాగు విధానం తీసుకురావడంతో కౌలు రైతు కష్టాలు మరింత పెరగనున్నాయి. ప్రభుత్వం సూచించిన పంటలు వేయకపోతే రైతుబంధు రాదని, మద్దతు ధర ఇవ్వమని తేల్చి చెప్పింది. దీంతో భూ యజమానులు తప్పకుండా ప్రభుత్వం సూచించిన పంటలు పండించాలి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 69వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ఒక్కొక్క రైతు కనీసం 2 నుంచి 10 ఎకరాలు కౌలుకు తీసుకుంటారు. వీరు ఎక్కువగా పత్తి, వరి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తారు. అయితే ప్రభుత్వం నియంత్రిత సాగు విధానంలో భాగంగా కొన్ని పంటలను సూచించింది. దీంతో ఆ పంటలు సాగు చేస్తేనే భూ యజమానులు తమ భూమిని కౌలుకు ఇచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం అందించే రైతుబంధు కోసం కౌలు రైతులు తప్పక యజమాని చెప్పే పంటలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయంపై ఆధారపడిన కౌలు రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఒకవేళ భూ యజమానుల సూచన మేరకు పంటలు వేసి నష్టపోతే నష్టపరిహారం కూడా భూ యజమానులకే తప్ప తమకు అందదని వారు వాపోతున్నారు. పంట దిగుబడులు రాకపోతే కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉంది. కౌలు రైతులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి రుణ అర్హత కార్డులు ఇవ్వాల్సి ఉండగా జిల్లాలో ఎక్కడ కూడా అలాంటి దాఖలాలు కానరావడం లేదు. బ్యాంకు రుణం పొందాలంటే కౌలు రైతుకు భూ యజమాని హామీ పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ హామీ పత్రం ఇస్తే ఏం జరుగుతుందో అనే భయంతో పట్టేదారులు వెనుకడుగు వేస్తున్నారు. ఫలితంగా కౌలు రైతులు పెట్టుబడుల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. గత మూడేళ్లలో కౌలు ధరలు నాలుగింతలు పెరిగాయి. మూడేళ్ల కింద పత్తి సాగు కోసం ఎకరం చేను రూ.8 వేల లోపు ఉండగా ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా తాంసీ, తలమడుగు, జైనాథ్, బేల, గుడిహత్నూర్, బజార్‌హత్నూర్, బోథ్, ఇచ్చోడ మండలాల్లో రూ.15వేలు దాటింది. ఎరువులు పురుగు మందులు, విత్తనాల ధరలు, కూలీల ఖర్చులు రెట్టింపయ్యాయి. పెరిగిన ధరలకు తోడు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక ప్రతి ఏటా కౌలు రైతులు కష్టాల్లో చిక్కుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి రుణ అర్హత కార్డులను ఇవ్వడంతో పాటు పెట్టుబడి సాయం రూ.5వేలు కౌలు రైతులకే అందించాలని కోరుతున్నారు.

# బీజేపీ కార్యక్రమాల్లో కనిపించని సీనియర్లు

హైదరాబాద్, జూన్ 23(తీన్మార్ న్యూస్):

తెలంగాణ బీజేపీలో గందరగోళం కొనసాగుతోంది. అగ్రనేతల పర్యటనలు వాయిదా పడటం.. పార్టీల్లో చేరికలు లేకపోవడం.. కాంగ్రెస్ పుంజుకుంటుందన్న ప్రచారంతో ఎక్కువ మంది సీనియర్లు సైలెంట్ అవుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనడం లేదు. బీజేపీ 9 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికీ బీజేపీ పేరుతో ప్రజల్లోకి వెళ్లారు బీజేపీ నేతలు. తెలంగాణలో గురువారం ఒక్కరోజే 35 లక్షల కుటుంబాలన కలవాలనుకున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుడి మొదలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలను కలస్తున్నారు. కానీ సీనియర్ నేతలు మాత్రం చాలా మంది సైలెంట్ గా ఉన్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తమ నియోజకవర్గాల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టలేదు. అలాగే మరికొంత మంది కీలక నేతలు కూడా అంతే అసంతృప్తితో ఉన్నారు. యెన్నం శ్రీనివాసరెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి వంటి వారు కూడా దూరంగా ఉన్నారు. వీరు ఇన్ యాక్టివ్ కావడంతో బీజేపీ హైకమాండ్ ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. ప్రధాని మోదీ పాలనా విజయాలపై చేపట్టిన కార్యక్రమం కాబట్టి అందరూ పాల్గొంటారని అనుకున్నారు. కానీ పార్టీ మారుతారని ప్రచారం జరుగుతున్న వారే పాల్గొనకపోవడంతో తెలంగాణ బీజేపీ గురించి ఢిల్లీ అగ్రనేతలు ఆరా తీస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈటల రాజేందర్ కొంత కాలగా బీజేపీ హైకమాండ్ పై అసంతృప్తిగా ఉన్నారు. ఆయన తెలంగాణ బీజేపీ చీఫ్ పదవిని ఆశిస్తున్నారు. కానీ హైకమాండ్ బండి సంజయ్ నే కొనసాగించాలని నిర్ణయించుకుంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ బీజేపీనేనని నమ్మి పార్టీలో చేరారు. కానీ ఇప్పుడు రెండు పార్టీల మధ్య ఏదో జరుగుతోందన్న భావనలో ఉన్నారు. అదే సమయంలో రాజగోపాల్ రెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ లో నే ఉండనున్నారు. రాజగోపాల్ రెడ్డి మళ్లీ పార్టీ మారకపోతే ఆయన సోదరుడిపై కాంగ్రెస్ లో అనుమాన మేఘాలుంటాయి. అందుకే ఆయన కూడా పార్టీ మారాలనుకుంటున్నారని అంటున్నారు. వీరిద్దరూ తరూ? సమవేశం అవుతున్నారని ఇంకా చాలా మంది పార్టీ మారే వారి జాబితాలో ఉన్నారంటున్నారు. తెలంగాణ బీజేపీపై హైకమాండ్ దృష్టి సారించలేకపోతోంది. అగ్రనేతల పర్యటనలు రద్దు అవుతున్నాయి. అమిత్ షా ఖమ్మం పర్యటన సందర్భంగా బలప్రదర్శనకు ఏర్పాట్లు చేసినప్పటికీ .. గుజరాత్ తో తుపాన్ కారణంగా రద్దు కావడంతో పార్టీ నేతల్లో నిరాశ ఏర్పడింది. అదే సమయంలో పార్టీ నేతల్లో ఏర్పడిన అసంతృప్తిని తగ్గించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు.

# పట్టపగలు దారుణ హత్య

కడప, జూన్ 23(తీన్మార్ న్యూస్):

కడప సంధ్య కూడలి వద్ద పట్టపగలు దారుణం జరిగింది. భూవివాదాల నేపథ్యంలో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తిని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఘటనలో శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు., పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జిమ్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన జరిగింది.

# ప్రైవేట్ సంస్థకు సీనరేజ్ వసూళ్లు

గుంటూరు, జూన్ 23(తీన్మార్ న్యూస్):

ఏపీ సర్కార్ కు వేల కోట్లలో లీజులు ఇస్తున్న శాఖకు నామమాత్రపు సీనరేజ్ వసూలు చేయడం మాత్రం బరువైపోతోందట. వసూళ్లు చేసిపెట్టే సంస్థలకు కమిషన్ రూపంలో ఆదాయాన్ని సమకూర్చాలని సర్కారు యోచిస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు గనుల శాఖ తెరపైకి తీసుకువచ్చింది. ఇక ఖనిజాలను తీసుకువెళ్లే వాహనాలు బరువు చెక్‌చేసుకునే వేయింగ్ మిషన్లను కూడా ప్రయివేటుకు కట్టబెట్టాలని దాదాపుగా నిర్ణయించింది. కొద్ది రోజుల క్రితం జరిగిన సమావేశంలో ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 6388 గనులను లీజుకు ఇచ్చారు. ఇప్పటివరకు వీటిపై అధికారం మైనింగ్ శాఖకే ఉంది. అయితే ఖనిజ రవాణా, సీనరేజ్‌లను వసూలు చేయడం శాఖలోని సిబ్బందికి కష్టంగా మారుతున్నట్లు ఆ శాఖ చెబుతోంది. సరైన దృష్టి సారించకపోవడం వల్ల ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నట్లు చెబుతున్నారు. అందుకే జిల్లాను ఒక యూనిట్‌గా గుర్తించి అక్కడ సీనరేజ్ వసూళ్ల బాధ్యతలను ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. దీనికి థర్డ్ పార్టీ అని ఒక ముద్దు పేరు కూడా పెట్టనున్నారు. ఇలా ప్రయివేటుకు వసూళ్ల బాధ్యత అప్పగించడం వల్ల 35 నుంచి 40 శాతం అదనపు ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సీనరేజ్ ద్వారా గత మూడేళ్లలో సగటున రూ.1,261 కోట్లు ఆదాయం వస్తుండగా, ప్రయివేటుకు అప్పగించడం ద్వారా రూ.1,765 కోట్లు వస్తుందని అధికారులు అరచనా వేస్తున్నారు. అయితే 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.1643 కోట్లు వసూలైన విషయం గమనిస్తే ఇది ప్రయివేటుకి ఇచ్చిన తరువాత వచ్చే అంచనా ఆదాయంకన్నా 122 కోట్లు మాత్రమే తక్కువ. గనుల తవ్వకాల అనంతరం ఖనిజాన్ని రవాణా చేసే సమయంలో భారీగా అక్రమాలు జరుగుతున్నట్లు చాలాకాలంగా ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. దీనిని గుర్తించడంలో, అరికట్టడంలో ఆ శాఖ సిబ్బంది విఫలమవుతున్నారు. అయితే ఇది నిర్లక్ష్యం కాదని, ఒత్తిడి వల్లనే అని చెబుతున్న అధికారులు తరలింపు సమయంలో వాటి బరువును తూచేందుకు గనులకు సమీపంలోనే వేబ్రిడ్జిలను ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తోంది. అయితే ఇవి కూడా ప్రయివేటు రంగం ద్వారానే ఏర్పాటుచేయాలని భావిస్తుండడం విశేషం. వేబ్రిడ్జిల వద్ద, క్వారీల వద్ద సిసి కెమేరాలను కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తున్నారుగ్రానైట్ వంటి ఖనిజాలపై సీనరేజ్‌ను వసూలు చేసే సమయంలో వాటి ఘనపుటడుగులు, విస్తీర్ణం ఆధారంగా లెక్కించేవారు. అయితే తాజాగా ఖనిజం బరువు ఆధారంగా సీనరేజ్‌ను లెక్కించాలన్న కొత్త ప్రతిపాదన కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. ఖనిజ విస్తీర్ణం కన్నా బరువును ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల సీనరేజ్ లెక్కలు పక్కాగా ఉంటాయని అధికారులు అంటున్నారు. ఈ విధానంతో 25 శాతం ఆదాయం అదనంగా పెరుగుతుందని వారు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఖనిజాల అక్రమ రవాణాకు చెక్ పెట్టవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు. ఆదాయం పెరిగినా ప్రయివేటుకు బాధ్యతలు అప్పగించడం వల్ల ప్రభుత్వం కొంత కమిషన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని భావిస్తు న్నారు. రవాణా చేసే వారి నుంచి ప్రయివేటు సంస్థలు కమిషన్ తీసుకుంటే అది వినియోగదారులపై ఆర్థికంగా ప్రభావం పడు తుందని అంటున్నారు.

# ఐ ప్యాక్ ఎఫెక్ట్...

## కార్యరంగంలోకి వైసీపీ ఎమ్మెల్యేలు

విజయవాడ, జూన్ 23(తీన్మార్ న్యూస్):

అధికార పార్టీలో శాసన సభ్యుల పని తీరు తీవ్రస్థాయిలో చర్చకు దారి తీసింది. గడప గడపకు కార్యక్రమం ద్వారా శాసన సభ్యుల పని తీరును ముఖ్యమంత్రి బేరీజు వేస్తుండటంతో వెనుకబడిన వారు కాస్త మెరుగు పడినట్టు కనిపిస్తోంది. కానీ ఇంకా కొందరు పనితీరుపై సీఎం జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 36, 34, 18... అధికార పార్టీలో శాసన సభ్యుల పని తీరు మెరుగు పడుతుందనేందుకు ముఖ్యమంత్రి ప్రకటించిన నెంబర్స్ ఇవి. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలకంగా తీసుకుంది. శాసన సభ్యులను ప్రతి గడపకు పంపి, ప్రజలతో మమేకం అయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన టాస్క్ ఇది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన మెదట్లో చాలా మంది శాసన సభ్యులు వెనుకబడ్డారు. ఆ తరువాత ముఖ్యమంత్రి గడప గడప కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. శాసన సభ్యుల పని తీరు గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని తెలియడంతో అంతా అలర్ట్ అయ్యారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో సీరియస్‌గా పాల్గొన్నారు. గత రెండు నెలల క్రితం వరకు 36 మంది శాసన సభ్యులు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వెనుకబడి ఉన్నారని ప్రచారం జరిగింది. అలాంటి వారిని తప్పించేందుకు సైతం పార్టీ అధినేత జగన్ రెడీగా ఉన్నారని భారీ ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఆ తరువాత పరిస్థితుల్లో భారీగా మార్పులు వచ్చాయని పార్టీ వర్గాలు అంటున్నాయి..పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యూహాత్మంగా గడప గడపకు మన ప్రభుత్వాన్ని తెర మీదకు తెచ్చారు. ఈ కార్యక్రమం భారీగా సక్సెస్ అయ్యింది కూడా. దీంతో జగన్ ఈ కార్యక్రమాన్ని మరింత జోరుగా పెంచేందుకు శ్రద్ద చూపించటంతో శాసన సభ్యులు, ఇంచార్జ్ కదలాల్సి వచ్చింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా సరే తప్పని పరిస్థితుల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనక తప్పలేదు. మొదట్లో చాలా మంది శాసన సభ్యులు లైట్ తీసుకున్నప్పటికి ఆ తరువాత పార్టీ అధినేతగా, ముఖ్యమంత్రిగా జగన్ చూపించిన శ్రద్ధ కారణంగా అందరూ గడప గడపకు కార్యక్రమంలో పాల్గొనక తప్పలేదు. దీంతో ఇప్పటి వరకు వెనుకబడిన శాసన సభ్యులు సైతం గడప గడపకు కార్యక్రమంలో ముందుకు వెళుతున్నారు. దీంతో 34 మందిపై అసంతృప్తి అంటూ మెదటి నుంచి జరుగుతున్న ప్రచారం కాస్త ఇప్పుడు 18మందికి తగ్గిపోయింది. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వెనుక బడిన శాసన సభ్యుల సంఖ్య ఉన్నపళంగా సగానికి పడిపోవటానికి కూడా ప్రత్యేకమైన కారణాలు లేకపోలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఐ ప్యాక్ టీం నిత్యం పర్యవేక్షిస్తోంది. శాసన సభ్యులు రోజూ ఎన్ని గంటలు నడిచారు, ఎంత మంది నియోజకవర్గ ప్రజలను కలిశారు, వంటి వివరాలను పర్యవేక్షించి రిపోర్ట్‌లు సీఎంవోకు పంపించారు.

## పొత్తులు...కత్తులు

విజయవాడ, జూన్ 23(తీన్మార్ న్యూస్):

ఏపీలో టీడీపీ , బీజేపీ మధ్య పరస్పర విమర్శలు పెరుగుతున్నాయి. జగన్ ప్రభుత్వం అవినీతి, అరాచకాల్లో మనిగిపోయిందని ఆ పార్టీ అగ్రనేతలు ప్రకటించారని మరి చర్యలెప్పుడు తీసుకుంటారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు .. ఏపీ టీడీప అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పదే పదే ఈ విషయాలను ప్రకటిస్తున్నారు. దీనిపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు. ఆ పార్టీ ఏపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మండి పడుతున్నారు. అచ్చెన్నాయుడు తీరును విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పినప్పుడు ఆర్టికల్ 355 ప్రకారం కేంద్రం కల్పించుకునే అధికారం ఉందని... ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని అచ్చెన్నాయుడు ఇటీవల డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ అగ్రనేతలు ఏపీలో అరాచక పాలన ఉందని అన్నారని ఆయన అంటున్నారు. ఏపీలో ప్రభుత్వ ఉగ్రవాదం, నేరాలపై అమిత్ షా తో పాటు నడ్డా కూడా ఆందోళన వ్యక్తం చేశారని టీడీపీ నేతలు వాదిస్తున్నారు. వివేకా కేసులో సీబీఐపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన దాడి చేస్తోందని.. ఏపీలో దళితులు, బడుగు వర్గాలపై జరుగుతున్న హింస బీజేపీకి కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఏపీ మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీలోకి సిబిఐని చంద్రబాబు అనుమతించలేదని, అమిత్ షాపై తిరుపతిలో దాడి జరిగితే చంద్రబాబు చర్యలు తీసుకోలేదని సోము విమర్శలు గుప్పించారు. ఆ విషయాలపై మాట్లాడే దమ్ముందా అంటూ చంద్రబాబుకు సోము వీర్రాజు సవాల్ విసిరారు. ల చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా వద్దన్నారని, చంద్రబాబు వ్యాఖ్యలపై ఆయనను మీడియా ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించలేదని సోము నిలదీశారు. సోము వ్యాఖ్యలపై ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రాష్ట్రాన్ని రావణ కాష్టంలాగా మార్చిన జగన్ పై కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరితే సోముకు ఎందుకు అంత కోపం వచ్చిందని అచ్చెన్న ప్రశ్నించారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ విధ్వంసంపై, పాలనపై పోరాడాల్సిన సోము వీర్రాజు ఆ పార్టీని వెనకేసుకు రావడానికి ప్రయత్నించడం దారుణం అన్నారు. అచ్చెన్నాయుడు తీరు ఆడలేక మద్దెల ఓడన్నట్లుగా ఉందని విష్ణువర్ధన్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీపై పోరాడలేక బీజేపీపై నిందలేయడం చేతకాని తనమేనన్నారు. వైసీపీపై పోరాడలేక బద్వేలు, ఆత్మకూరు ఉపఎన్నికల్లో పోటీ చేయలేక పారిపోయారు..స్థానిక ఎన్నికల్లో నామినేషన్లలు వేసి మరీ పోటీకి దూరంగా ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీగా వైసీపీ వైఫల్యాలపై నిలదీయలేకపోయారు.. ప్రతిపక్ష పార్టీగా అన్ని రకాలుగా వైఫల్యంగా చెందారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ గా ఘోర వైఫల్యం చెందిన విషయాన్ని ప్రజలు గుర్తించారని.. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీజేపీపై వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యంపై కేంద్రం జోక్యం చేసుకోవాలనుకుంటే 2018-19లోనే ఏపీలో రాష్ట్రపతి పాలన విధించేవారని విష్ణువర్ధన్ రెడ్డి గుర్తు చేశారు. అప్పట్లో సాక్షాత్తూ హోంమంత్రి అమిత్ షా పై తిరుపతిలో రాళ్ల దాడి జరిగిందన్నారు. ఓ వైపు పొత్తు కోసం ప్రయత్నిస్తూ.. మరో వైపు బీజేపీని దెబ్బతీసే కుట్రలను తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ అమలు చేస్తోందని విష్ణువర్ధన్ రెడ్డి మండిపడ్డారు. కేంద్రం .. ఏపీలో వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని.. ఆ రెండు పార్టీలు ఒకటేనన్న అభిప్రాయం కల్పించేందుకు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రోజూ అలాంటి ప్రకటనలు చేస్తున్నారన్నారు. పొత్తులు ఉంటాయనుకున్న పార్టీల మధ్య ఇలా మాటల మంటలు పెరుగుతూండటంతో.. ఏపీ రాజకీయాల్లో కొత్త పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

## ముద్రగడకు జనసైనికుల వినూత్న నిరసన

కాకినాడ, జూన్ 23(తీన్మార్ న్యూస్):

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను విమర్శిస్తూ.. ద్వారంపూడిని సమర్థిస్తూ లేఖ రాసిన ముద్రగడ పద్మనాభంపై జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు వినూత్న నిరసన తెలుపుతున్నారు. కాపు రిజర్వేషన్ల పోరాటానికి ద్వారంపూడి సహకరించారని అలాంటి వ్యక్తిపై నిందలేయడం ఏమిటని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. దీంతో కాపు రిజర్వేషన్ల పోరాటాన్ని ముద్రగడ వైసీపీకి తాకట్టు పెట్టారని.. జనసైనికులు మండి పడుతున్నారు. అందుకే.. ఒక్కో కార్యకర్త రూ. వెయ్యి చొప్పున ముద్రగకు మనీయార్డర్ చే?తున్నారు. గోదావరి జిల్లాల్లో దీన్నో ఉద్యమంలా చేపట్టి పెద్ద ఎత్తున ఒక్కొక్కరు రూ. వెయ్యి చొప్పున ముద్రగడకు పంపుతున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గతంలో కాపు ఉద్యమానికి సహకరించారని లేఖలో ముద్రగడ కొనియాడారు. దీంతో కాపు ఉద్యమంలో ముద్రగడతో ప్రయాణించినప్పుడు తెలియక ఆయనతో ఉప్మా తిన్నామని జనసేన కార్యకర్తలు చెబుతున్నారు. ఆ ఉప్మా పంపిన ద్వారంపూడికి డబ్బులు తిరిగి పంపాలంటూ ముద్రగడకు మనియార్డర్లు పంపుతున్నారు. ఉద్యమాన్ని ద్వారంపూడికి తాకట్టు పెట్టిన ముద్రగడ తిరిగి డబ్బులు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. “మీరు తిన్న ఉప్మాకూ డబ్బులు పంపుతున్నాం” అంటూ జనసేన పీఏసీ సభ్యుడు పంతం నానాజీ వ్యాఖ్యలు చేశారు. ద్వారంపూడిని సమర్థిస్తూ.. పవన్ ను విమర్శిస్తూ ముద్రగడ లేఖ రాయడంపై ఇప్పటికే కాపు సంక్షేమ సేన నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి కాపు జాతిని తాకట్టు పెట్టవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. ముద్రగడ పద్మనాభం లేఖ కాపులంతా తలదించుకునేలా ఉందన్నారు. ఆయన స్థాయిని ఆయనే ఈ లేఖతో దిగజార్చుకున్నారని తెలిపారు. జనసేనాధిపతిగా ఉన్న పవన్ కళ్యాణ్‌ను సినీ హీరోగా ప్రస్తావించడం వెనుక కుట్ర అర్థం అవుతుందని అన్నారు. కాడి పారేసి ఇంట్లో కూర్చున్న ముద్రగడ ఇప్పుడు లేఖ రాయడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. కాపు ఉద్యమంలో నష్టపోయిన వారిని పరామర్శించారా అంటూ నిలదీశారు. వంగవీటి మోహనరంగా పేరు జిల్లాకు పెట్టాలని ఎందుకు డిమాండ్ చేయలేదని కొన్ని కాపు సంఘాలు ముద్రగడను ప్రశ్నిస్తున్నాయి. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి .. పవన్ కళ్యాణ్‌ను, అతని కుటుంబ సభ్యులను బూతులు తిడితే ఎక్కడున్నారని ప్రశఅనించారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి కాపు మహిళలను కొడితే ఎందుకు ఖండించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు రిజర్వేషన్ ఇవ్వను అన్న జగన్‌కు ఎలా మద్దతు ఇస్తున్నావంటూ కృష్ణాంజనేయులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై ముద్రగడ ఇంకా స్పందించాల్సి ఉంది.

# విశాఖలో అడ్డూ, అదుపు లేకుండా భూ దందా

విశాఖపట్నం, జూన్ 23(తీన్మార్ న్యూస్):

విశాఖ బ్రిటిష్ వారి కాలంలో జిల్లాగా ఏర్పడింది. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ప్రాంతమిది. తరువాత కాలంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు విశాఖ నుంచే ఏర్పడ్డాయి. అంటే ఒకపుడు ఉత్తరాంధ్రా అంతా విశాఖ జిల్లాగానే ఉండేదన్న మాట. ఇక విశాఖ విభజన ఏపీలో ఇప్పటికీ పెద్ద జిల్లావే. విశాఖలో మొదటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. అలాగే పారిశ్రామిక విస్తరణ జరిగిన తరువాత అనేక ఇతర పరిశ్రమలు కూడా వచ్చాయి. ఇక విశాఖలో నలభయేళ్ల క్రితం వరకూ జనాభా గట్టిగా అయిదారు లక్షలు మాత్రమే. కార్పోరేషన్ గా ఏర్పడింది కూడా ఆనాడే.విశాఖలో ప్రభుత్వ భూములకు కొదవ లేదు అన్న మాట కొన్ని దశాబ్దాల క్రితం ఉండేది. ఏ పరిశ్రమ పెట్టాలన్నా విశాఖ అనుకూలం అనడానికి కూడా విస్తారంగా భూములు, నీరు ఉండడమే కారణం. రెవిన్యూ రికార్డుల లెక్క ప్రకారం చూస్తే వేలాది భూములు విశాఖ నిండా ఉన్నాయని చెబుతారు. అలాంటి విశాఖలో పాతికేళ్ళ నుంచే భూములు మెల్లగా తగ్గిపోవడం మొదలయ్యాయి. విశాఖ కూడా ఆ సమయం ఉంచే అభివృద్ధిలో పరుగులు తీస్తూ సాగుతోంది. దాంతో భవిష్యత్తుని నాడే చూసిన జాగ్రత్తపరులు హిరణ్యాక్షుడి తరహాలో విశాఖ భూములను చాప చుట్టేసారు అన్న ఆరోపణలు ఉన్నాయి.విశాఖలో రాజకీయ పరిణా మాలు కూడా మూడు దశాబ్దాల నుంచి మారిపోయాయి. స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాల వారు రావడంతో వారికి ఉన్న ముందు చూపుతో పాటు, వ్యాపార ఆలోచనలు కలగలిపి విశాఖ భూములకు రెక్కలు వచ్చేలా చేశాయని చెబుతారు. ఇక గత రెండు దశాబ్దాలుగా చూసుకుంటే విశాఖ జిల్లాలో భూ కబ్జాలకు గురి కాని ప్రాంతం లేదనే చెబుతారు. దీని మీద వారూ వీరూ అన్న తేడా లేకుండా ఎవరికి పలుకుబడి ఉంటే వారే పెత్తందార్లు అయిపోయారు అన్నది కూడా ఉంది. దాంతో విశాఖలో ప్రభుత్వ భూములన్నీ కూడా హాంఫట్ అన్నట్లుగా మాయం అయిపోయాయి.ఇక తెలుగుదేశం గత అయిదేళ్ల పాలనలో విశాఖలో పెద్ద ఎత్తున భూ దందా సాగిందన్న ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తూ చంద్రబాబు మంత్రివర్గ సహచరుడు అయ్యన్నపాత్రుడే విశాఖలో పెద్ద ఎత్తున భూములు కబ్జా అయ్యాయని సంచలన అరోపణలు చేశారు. ఇక విపక్షాలు అన్నీ కలసి ఆందోళను చేసిన మీదట చంద్రబాబు సర్కార్ సిట్ ని ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపించింది. ఆ నివేదిక బయటపెట్టకుండానే బాబు గద్దె దిగారు, ఇపుడు వైసీపీ సర్కార్ కొత్తగా సిట్ ని ఏర్పాటు చేసింది. దీని నివేదిక ఇంకా రాలేదు కానీ విశాఖలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని మంత్రులు అవంతి శ్రీనివాసరావు, కన్నబాబు చెబుతున్నారు. ఇక నాడు భూకబ్జా జరిగిందని ఒప్పుకున్న టీడీపీ ఇపుడు ప్లేట్ ఫిరాయించడమేంటి అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా విశాఖలో భూములు పెద్దల చేతిలో ఉన్నాయని మేధావులు అంటున్నారు. విశాఖ బాగుపడాలంటే ఆ భూములు వెనక్కి తీసుకురావాలని కూడా వారు కోరుతున్నారు. ఈ విషయంలో కేవలం టీడీపీ నేతలు మాత్రమే కాదు అన్ని పార్టీల వారు ఉన్నారని కూడా అంటున్నారు. మరి రాజకీయాలకు అతీతంగా భూ దందాల పైన ఆపరేషన్ చేయగల సత్తా అధికార పార్టీకి ఉందా అన్నదే పెద్ద సందేహం.

# అనంతలో క్రెడిట్ వార్

అనంతపురం, జూన్ 23(తీన్మార్ న్యూస్):

ఏపీలో ఇప్పుడు ఏ అభివృద్ధి పని జరిగినా క్రెడిట్ వార్ మాత్రం కామనైపోయింది. మేం పునాది వేశామని ఒకరంటే? మేం పూర్తి చేశామని మరొకరు కౌంటరిస్తూ? పొలిటికల్ హీట్ పెంచేస్తున్నారు. పై నుంచి కింది దాకా అన్ని దశల్లో ఇదే వరస. ఇప్పుడు అనంతపురంలోని ఓ వంతెన కూడా ఈ వార్‌లో నలిగిపోతూ? అసలు నన్నెందుకు కట్టార్రా నాయనా?అని ఆత్మఘోష వెళ్ళబోసుకుంటోందట. అనంతపురం వాసుల ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతూ? టవర్ క్లాక్ దగ్గర ఫ్లైవోవర్ నిర్మించారు. గతంలో ఇక్కడున్న పాత బ్రిడ్జి బాగా దెబ్బతిని.. పెరిగిన ట్రాఫిక్ కి అనుకూలంగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదే సమయంలో అనంతపురం మీదుగా చెన్నై- బళ్లారి జాతీయ రహదారి విస్తరణ పనులు జరిగాయి. ఈ ప్రతిపాదన చాలా ఏళ్ల నుంచి ఉన్నా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక పనుల వేగం పెరిగింది.సుమారు 311 కోట్లతో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అనంతపురం ఎంట్రన్స్‌లో ఉన్న పంగల్ రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు వరకు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా టవర్ క్లాక్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. 15 నెలల్లోనే పాత బ్రిడ్జి కూల్చివేయడం, కొత్తగా రెండు వరుసల్లో కొత్త ఫ్లై వోవర్ కట్టడం జరిగిపోయాయి. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల నగర రూపు కూడా మారిందన్నది లోకల్ టాక్. సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త బ్రిడ్జి మీద వైసీపీ నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అదే రోజు రాత్రి విద్యుత్ దీపాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ క్రెడిట్ అంతా వైసీపీదేనని చెబుతున్నారు ఆ పార్టీ నాయకులు. సరిగ్గా ఇక్కడే టిడిపి నేతలు ఎంటరైపోయారు. అసలు ఈ ఫ్లైవోవర్ మా పుణ్యమేనంటూ ప్రచారం మొదలుపెట్టారు. గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దగ్గరికి చాలాసార్లు వెళ్లి బ్రిడ్జి కోసం ప్రయత్నాలు చేశామని, అది టీడీపీ హయాంలోనే మంజూరైందని చెప్పుకుంటున్నారట ఆ పార్టీ నేతలు. దీని మీద వైసిపి, టిడిపి నాయకుల మధ్య మాటలు యుద్ధం జరుగుతోంది. మేం శాంక్షన్ చేయించుకు వచ్చామన్నది టీడీపీ వెర్షన్ కాగా?అంత సీన్ ఉంటే.. పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నది వైసీపీ క్వశ్చన్.ఆ రెండు పార్టీలు అలా పోట్లాడుకుంటే? మేమున్నామంటూ మధ్యలో ఎంటరైపోయారు బీజేపీ నాయకులు. బ్రిడ్జి క్రెడిట్ మొత్తం మాదంటూ గట్టిగా వాయిస్ వినిపిస్తున్నారు. మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతో వంతెన కడితే? మధ్యలో మీ పెత్తనమేందన్నది కాషాయ పార్టీ క్వశ్చన్. కష్టమైనా నష్టమైనా అంతా మాదేనని, క్రెడిట్ మాకే దక్కాలని అంటున్నారట బీజేపీ నేతలు. మేం తెచ్చిన నిధులతో వాళ్ళు సోకులు చేసుకుంటున్నారని విమర్శిస్తోంది అనంతపురం కమలదళం.అసలు మాది, మీది అని కొట్టుకోవడానికి వీళ్లంతా ఎవరు? అది జనం సొమ్ముతో? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జరిగిన నిర్మాణం కదా అన్నది కామన్ మ్యాన్ వాయిస్. ఆ విషయాన్ని పక్కనబెట్టి మూడు పార్టీలు క్రెడిట్ వార్‌కు దిగడం జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచుతోంది.నిర్మాణ పరమైన క్రెడిట్ కోసం కొట్టుకోవడం ఒక ఎత్తయితే?.ఇప్పుడు ఇంకో రకమైన రాజకీయం రంజుగా నడుస్తోంది. బ్రిడ్జిని అయితే తాత్కాలికంగా ప్రారంభించారు..కానీ.. ఇంకా పేరు పెట్టలేదు. సీఎం జగన్ చేత గ్రాండ్‌గా రిబ్బన్ కత్తిరించి బ్రిడ్జికి పేరు పెట్టాలని భావిస్తున్నారు వైసీపీ నాయకులు. మిగిలిన పార్టీలు, ప్రజా సంఘాలు మాత్రం పూలే, అంబేద్కర్, అబ్దుల్ కలాం, తరిమెల నాగిరెడ్డి ,నీలం సంజీవరెడ్డి ఇలా రకరకాల పేర్లు సూచిస్తున్నాయి. ఈ విషయంలో కూడా పొలిటికల్ వార్ జరుగుతూనే ఉంది. జనం మాత్రం క్రెడిట్ ఎవరన్నా తీసుకోనీ? ఎవరి పేరైనా పెట్టుకోనీ?మాకు ట్రాఫిక్ ఇబ్బందులు తీరాయని హ్యాపీగా ఉన్నారు. రాజకీయ నాయకుల బారసాల తిప్పల్ని మాత్రం ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ఏపీలో అన్నా వర్సెస్ చెల్లి..?

కడప, జూన్ 23(తీన్మార్ న్యూస్):

‘నేను జగనన్న వదిలిన బాణాన్ని. జగనన్నకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి. వైసీపీకి ఓటెయ్యండి’ ఈ వ్యాఖ్యలు చేసింది ఎవరో అందరికీ అర్థమయ్యే ఉంటుంది కదూ. ఇంకెవరు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. ఒకప్పుడు అన్న వైఎస్ జగన్‌కు కొండంత అండగా నిలిచారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి తీసుకువచ్చే వరకు అన్నకు తోడుగా నిలిచారు. అన్న జైల్లో ఉన్నప్పుడు మరో ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర సైతం చేశారు. 2014, 2019 ఎన్నికల ప్రచారంలో స్టార్ కాంపైనర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇదంతా గతం. కానీ ఇప్పుడు సీన్ మారింది. ఒకప్పుడు రక్తం పంచుకుపుట్టిన చెల్లిగా అన్నకు తోడుగా ఎన్నికల ప్రచారం చేసిన వైఎస్ షర్మిల మళ్లీ ఏపీకి వస్తారని ప్రచారం జరుగుతుంది. తెలంగాణలో పార్టీ పెట్టిన ఆమె తెలంగాణకు పరిమితం కాకుండా ఏపీకి ఎందుకు వస్తున్నారు. వైఎస్ఆర్ టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తారని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో యాక్టివ్ చేసేందుకు ఆమె ఏపీలో అడుగు పెట్టబోతున్నారని ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే వచ్చే ఎన్నికలు అన్నా వర్సెస్ చెల్లెలుగా మరే అవకాశం లేకపోలేదు.2019 ఎన్నికల అనంతరం వైఎస్ షర్మిల తెలంగాణకే పరిమితమయ్యారు. ఏపీ సీఎం, సోదరుడు వైఎస్ జగన్‌తో వైఎస్ షర్మిలకు పదవులు, ఆస్తుల పంపకాల విషయంలో విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో వైఎస్ షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించడంతోపాటు తెలంగాణ వ్యాప్తంగా అనేక ధర్నాలు, నిరసనలు చేశారు. అంతేకాదు పోరాటాలు సైతం చేశారు. పాదయాత్ర సైతం చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోడలిని అంటూనే బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో షర్మిల ధ్వజమెత్తుతున్న సంగతి తెలిసిందే. అయితే తెలంగాణలో వైఎస్ఆర్టీపీకి ఆదరణ అంతగా ఉండదని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. అంతేకాదు తెలంగాణ రాజకీయ పార్టీలు సైతం వైఎస్ షర్మిలను స్థానికేతరురాలిగా విమర్శలు చేస్తున్నారు. ఇలా అయితే తెలంగాణలో నెగ్గుకు రావడం కష్టమని వైఎస్ షర్మిల భావించినట్లున్నారు. అదే తరుణంలో కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. దీంతో ఆమె దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లింది. తెలంగాణలో అగమ్యగోచరంగా తిరుగుతున్న బాణాన్ని ఇప్పుడు ఏపీవైపు ఎక్కుపెట్టింది అని ప్రచారం జరుగుతుంది.ఇంతకీ ఏపీవైపు వైఎస్ షర్మిల ఎందుకు వస్తుందనే సందేహం కలిగే ఉండొచ్చు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేందుకు షర్మిల సిద్ధమయ్యారనే ప్రచారం జరుగుతుంది. వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం అనంతరం ఆమె ఏపీ కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తారనే ప్రచారం జరుగుతుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే ధృవీకరించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో జూలై 6న ఇడుపులపాయకు సోనియా గాంధీ లేదా రాహుల్ గాంధీతో కలిసి వైఎస్ షర్మిల రాబోతున్నట్లు సమాచారం. అక్కడ వైఎస్ షర్మిలతో కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పిస్తారు. ఆ తర్వాత అక్కడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బహిరంగసభ లేదా కాంగ్రెస్ నేతలతో సమావేశం జరుగుతుందని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. బహిరంగ సభ లేదా కాంగ్రెస్ నేతల సమావేశంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని షర్మిల విలీనం చేస్తున్నట్లు ప్రకటిస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే సమావేశంలో షర్మిలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటారని ప్రచారం జరుగుతుంది. అనంతరం ఏపీ కాంగ్రెస్ పగ్గాలు వైఎస్ షర్మిలకు అప్పగించబోతున్నట్లు ప్రచారం జరుగుతుంది.రాహుల్ గాంధీని ప్రధానిమంత్రిని చేయడమే వైఎస్ రాజశేఖర్ రెడ్డి లక్ష్యం. వైఎస్ఆర్ మరణించే వరకు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని పలు వేదికలపై ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తండ్రి కోరికను నెరవేర్చడమే తన లక్ష్యమని వైఎస్ షర్మిల భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా రాష్ట్ర రాజకీయాల్లో వైఎస్ షర్మిల క్రియాశీకలంగా వ్యవహరిస్తే ఎవరికి లాభం అనేది ఆసక్తికరంగా మారింది. వైఎస్ షర్మిల నిజంగానే కాంగ్రెస్‌లో చేరితే వైసీపీని, ప్రభుత్వాన్ని, వైసీపీ పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను షర్మిల నిలదీయాల్సి ఉంటుంది. అధికార పార్టీని విమర్శించకుండా రాజకీయం చేయడం అసాధ్యం. అలాగని షర్మిల వైసీపీపై విమర్శలు చేస్తే ఆ పార్టీ విశ్వసనీయతకు ఇబ్బందే. అంతేకాదు షర్మిలపై మంత్రులు, ఎమ్మెల్యేలు ఎదురుదాడికి దిగితే అది రాజకీయ యుద్ధం. కానీ అంతటికి సాహసిస్తారా అన్న చర్చ మొదలైంది. కాబట్టి జగనన్న బాణం గురి తప్పి తిరిగి వచ్చి ఆయనకే గుచ్చుకొంటే రాజకీయాలలో పరాభవం తప్పదనే ప్రచారం కూడా లేకపోలేదుమరోవైపు వైఎస్ షర్మిల ఎంట్రీతో ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేనలకు ఇబ్బంది అనే ప్రచారం కూడా ఉంది. వైసీపీ వ్యతిరేక ఓటును క్యాష్ చేసుకోవాలని ఆ పార్టీలు భావిస్తున్నాయి. అయితే వైఎస్ షర్మిల రంగంలోకి దిగితే ఆ ఓట్లు కాస్త ఆమె వైపునకు పడతాయని ఫలితంగా అది ప్రతిపక్షాలకు నష్టం చేకూర్చడంతోపాటు వైసీపీకి మరింత లబ్ధి చేకూర్చినట్లు అవుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది

## ఎన్నికల మూడ్ లోకి పార్టీలు...

హైదరాబాద్, జూన్ 23(తీన్మార్ న్యూస్):

తెలంగాణలో ఎన్నికల మూడ్ వచ్చేసింది. ప్రధాన పార్టీలు గేర్లు మార్చి వేగం పెంచాయి. అధికార భారత రాష్ట్ర సమితి పార్టీ పరంగా పెద్దగా కార్యక్రమాలు నిర్వహించనప్పటికీ.. ప్రభుత్వం తరపున మాత్రం వారంలో మూడు, నాలుగు కార్యక్రమాలను నిర్వహిస్తూ గత తొమ్మిదేళ్ళ తమ పాలనలో ఏం చేశామో ప్రజలకు వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు. కలెక్టరేట్ల కొత్త భవనాలు, హౌజింగ్ కాలనీల ప్రారంభోత్సవాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ విరివిగా పాల్గొంటున్నారు. కేసీఆర్ కేబినెట్‌లో కీలక మంత్రులు కేటీరామారావు, హరీశ్ రావు సైతం జిల్లాల పర్యటనలను వేగవంతం చేశారు. తాజాగా హైదరాబాద్ నగర సిగలో మూడో ఆణిముత్యాన్ని చేర్చారు గులాబీ బాస్ కేసీఆర్. నగరం నడిబొడ్డు రూపురేఖలు మారుస్తూ ట్యాంక్ బండ్ సమీప ప్రాంతంలో నిర్మించిన కట్టడాలలో తొలుత భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదయ్యాక తమ ప్రభుత్వం అత్యంత ప్రతిస్టాత్మకంగా నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. తాజాగా ట్యాంక్ బండ్ పక్కనే జలదృశ్యానికి సమీపంలో నిర్మించిన అమర వీరుల స్థూపాన్ని సీఎం ఆవిష్కరించారు. నభూతోనభవిష్యతిలా అమరజ్యోతి ప్రారంభోత్సవంలో డ్రోన్ షో నిర్వహించారు. చాలా రోజుల తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమ అంశాలను ప్రస్తావించి, సభికుల్లో ఉద్వేగం రేకెత్తించారు. ఇకపై జిల్లాల పర్యటనలను కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వేగవంతం చేస్తారన్న ప్రచారం బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతోంది.ఇక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీది జోరందుకున్న వైనం. కర్నాటక ఎన్నికల ఫలితాలిచ్చిన ఉత్సాహంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు దూకుడు ప్రదర్శిస్తున్నారు. కర్నాటక ఫలితాల వరకు తెలంగాణలో మూడు పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సమాన స్థాయిలో ధీటుగా వున్నాయని అంతా భావించారు. కానీ కర్నాటక ఫలితాలు తెలంగాణపై పెద్ద ప్రభావాన్నే చూపాయి. రాష్ట్రంలో బీజేపీ నేతల్లో ఒక్కసారి స్థబ్దత ఏర్పడింది. ఆ పార్టీ ప్రారంభించిన ఆపరేషన్ ఆకర్ష నిలిచిపోయింది. అదేసమయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం పెరిగింది. పార్టీలో చేరికలు కూడా పెరిగాయి. ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు సమాన దూరం పాటిస్తున్న సమయంలో వెల్లడైన కర్నాటక ఫలితాలు వారిద్దరినీ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపేలా చేశాయి. అయితే, ఇక్కడ ఓ గొబెల్స్ ప్రచారం.. ఇంకా చెప్పాలంటే ఒకట్రెండు మీడియా సంస్థలు కావాలని రాస్తున్న వార్తలు గందరగోళం రేకెత్తిస్తున్నాయి. చాలా కాలం క్రితమే కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన పలువురు నేతలు తిరిగి గాంధీభవన్ వైపు చూస్తున్నారంటూ రెండు పత్రికలు అదేపనిగా కథనాలు రాస్తున్నాయి. తాము పార్టీ మారడం లేదని వారు పదేపదే చెబుతున్నా.. ఈ ఊహాజనిత వార్తలను కొందరు కొనసాగిస్తున్నారు. బీజేపీలో వున్న ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నది ఆ కథనాల సారాంశం. అయితే, వారు పదేపదే తమకా ఆలోచన లేదని చెబుతూ వుండడం బీజేపీ నాయకత్వానికి కాస్త ఊరటనిచ్చే అంశం.జిల్లాల వారీగా చూస్తే ఉమ్మడి పాలమూరు, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలపై కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చర్చ జరుగుతోంది. ఈ నాలుగు జిల్లాల్లో కలిపి మొత్తం 40 అసెంబ్లీ సీట్లున్నాయి. వీటిని ఏకమొత్తంగా కైవసం చేసుకునేందుకు టీపీసీసీ వ్యూహరచన చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీలో వున్న ఓ కీలక నేతను రప్పించుకోవడం ద్వారా ఆ జిల్లాలో పట్టుసాధించాలని టీపీసీసీ వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సైతం తమకు పట్టున్న జిల్లాల్లో ఏకమొత్తంగా సీట్లు కైవసం చేసుకోవాలని ప్లాన్ చేస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని విద్యావంతులను ప్రభావితం చేసే దిశగా కమలనాథులు కార్యాచరణ అమలు చేస్తున్నారు. ఇంటింటికీ బీజేపీ పేరిట బీజేపీ రాష్ట్ర నేతలు గ్రౌండ్ లెవెల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కరీంనగర్ జిల్లాల్లో టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్, సికింద్రాబాద్ పరిధిలో కేంద్ర టూరిజం శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, పార్టీ అధిష్టానమిచ్చిన ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించారు. మూడు ప్రధాన పార్టీలు ప్రజల్లోకి వెళ్ళేందుకు తమదైన శైలిలో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుండడంతో తెలంగాణలో ఎన్నికల మూడ్ సుస్పష్టంగా కనిపిస్తోంది.



# విజయ్‌తో సీత రొమాన్స్ చేసేనా ?

విజయ్ దేవరకొండ పరశురామ్ లయికలో ఓ చిత్రం రూపుదిద్దుకొంటోంది. 'సీతారామం'లో సీతగా అలరించిన మృణాల్ ఠాకూర్‌ను ఈ చిత్రంలో కథానాయికగా ఎంపిక చేశారు. ఈ చిత్రంలో తొలుత పూజా హెగ్డేను కథానాయుకగా అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల ఆ స్థానంలో మృణాల్ వచ్చి చేరింది. అయితే విజయ్ దేవరకొండ యాటిట్యూడ్, స్టైల్ ఆఫ్ యాక్టింగ్‌కు అతని సరసన ఎంతవరకూ సూట్ అవుతుందో అన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు అభిమానులు. నటన పరంగా మృణాల్ మెప్పించినా, కెమిస్ట్రీ విషయంలో న్యాయం చేయగలదా అన్న సందేహంలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు హాట్ హాట్ అందాలతో మెప్పించడమూ మృణాల్‌కు తెలుసు. కానీ తెలుగు ప్రేక్షకులు ఆమెను 'సీతారామం'లో సీతగా, తమ పక్కింటి అమ్మాయిగానే భావిస్తున్నారు. విజయ్ దేవరకొండ చిత్రాల్లో రొమాన్స్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ రేంజ్‌లో మృణాల్ మెప్పించ గలదా అన్నదే ప్రస్తుత ప్రశ్న. మరి దర్శకుడు మృణాల్ పాత్రను ఎలా తీర్చిదిద్దుతారో చూడాలి.యితే ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ డాక్యుమెంటరీ డైరెక్టర్‌గా కనిపించబోతోందని చిత్ర వర్గాల నుంచి సమాచారం అందిండి. ఓ డాక్యుమెంటరీ కోసం అమెరికా నుంచి.. ఇండియా వస్తుంది హీరోయిన్. హీరోతో పరిచయం ఏర్పడుతుంది. అలా వీళ్లిద్దరి మధ్య లవ్ జర్నీ మొదలువుతుంది. హీరోది నిరుద్యోగి పాత్ర. ఆ ప్రయత్నాల్లో ఉంటూ అమెరికా వెళ్లాలని కలలు కంటుంటాడు. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోకి.. తన లవ్ స్టోరీకీ మధ్య ఉండే స్ట్రగుల్ ÷నైల్‌గా ఏమైంది అన్నదే సినిమా ఇతివృత్తం. ఈ చిత్రానికి 'కుటుంబరావు' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు (అతి సజీతీబీ) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

# ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ఉపాసన

అభిమానులకు థాంక్స్ చెప్పిన చరణ్ గోబల్ స్టార్ రామ్‌చరణ్ భార్య ఉపాసన మంగళవారం తెల్లవారుజామున పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దాంతో అటు కొణిదెల ఫ్యామిలీ, ఇటు కామినేని ఫ్యామిలీ సంబురాల్లో మునిగిపోయారు. మెగా ప్రిన్సెస్ వచ్చిందంటూ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయింది. ఇక ఆ రోజు హాస్పిటల్ వద్ద మెగా అభిమానులు చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఆస్పత్రి చుట్టుపక్కల పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మెగా ఫ్యామిలీపై ఉన్న అభిమానాన్ని చాటి చెప్పారు. పలువురు సెలబ్రెటీలు సోషల్ మీడియా వేదికగా రామచరణ్, ఉపాసనలకు అభినందనలు వెల్లువెత్తాయి. కాగా శుక్రవారం ఉపాసన డిశ్చార్జ్ అయింది. ఈ నేపథ్యంలో మెగా కపుల్ మీడియాతో మాట్లాడారు. వారికి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఆడబిడ్డ పుట్టినందుకు ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పెళ్లయిన పదకొండేళ్ల తర్వాత ఈ జంట తల్లిదండ్రులయ్యారు.



# రామ్ సినిమా టైటిట్ స్కంధ ?

నెల రోజుల కిందట మాస్ తండర్ అంటూ రిలీజైన రామ్-బోయపాటి సినిమా గ్లింప్స్ ఓ రేంజ్‌లో అంచనాలు పెంచేసింది. రామ్‌పోతినేని నెవర్ బిఫోర్ అనే విధంగా ఊరమాస్ క్యారెక్టర్‌లో కనిపించ బోతున్నట్లు స్పష్టమయింది. ముందుగా ఆగుస్టు 11న డేట్ లాక్ చేసుకున్న ఈ సినిమా అదే రోజున భోళా శంకర్ కూడ రావడంతో కాస్త ముందుకు జరిగింది. ఈ సినిమా వినాయక చవితి వీక్ సందర్భంగా సెప్టెంబర్ 11న విడుదల కానుంది. తాజాగా రామ్ పంచుకట్టుతో ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ విడుదల తేదిని కన్ఫర్మ్ చేశారు. అనుకున్న తేదీ కంటే ముందే రావడంతో అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇక ఈ సినిమా టైటిల్‌ను జూన్ 28న రివీల్ చేస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాకు స్కంధ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు సమాచారం. దీనిపై క్లారిటీ రావాలంటే మరో వారం రోజులు వేచి చూడాల్సిందే. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్‌కు జోడీగా శ్రీలీల నటిస్తుంది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.



# అది ఆస్పత్రి కాదు... దేవాలయం: శ్రీలీల

నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'భగవంత్ కేసరి' చిత్రంలో శ్రీలీల ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్య బాలకృష్ణ సర్కిల్‌లో ఏ ఫంక్షన్ జరిగినా.. అందులో శ్రీలీల ప్రత్యక్షం అవుతోంది. తాజాగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 23వ వార్షికోత్సవం లోనూ శ్రీలీల మెరిసింది. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఈరోజు హాస్పిటల్ ఒక దేవాలయం కన్నా గొప్పదిలా మారింది అంటే కారణం బాలయ్య' అంటూ.. ఈ హాస్పిటల్‌కి సంబంధించిన ఓ సంఘటనను ఈ వేడుకలో శ్రీలీల షేర్ చేసుకుంది. బాలకృష్ణగారికి కూడా ఈ విషయం తెలియదు. మా సెట్లో ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఒక సీన్ షూట్ చేసేటప్పుడు.. నా కేర్ టేకర్ రోల్ ప్లే చేస్తున్న ఓ పెద్దావిడ.. సడెన్‌గా పక్కకి వెళ్లి కన్నీళ్లు పెట్టుకుంది. ఏమైందమ్మా.. ఎందుకు ఏడుస్తున్నావ్? అని అడిగితే.. బాధతో కాదు.. ఈ కన్నీళ్లు సంతోషంతో వస్తున్నాయని అంది. ఏంటి విషయం అని అడిగాను. అప్పుడామె.. తను క్యాన్సర్‌తో బాధపడుతున్నప్పుడు ఎవరూ తనకు హెల్ప్ చేయలేదని చెప్పింది. ట్రీట్‌మెంట్‌కి చాలా డబ్బులు కావాలి. ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఎవరూ హెల్ప్ చేయలేదు. అప్పుడు నేను బసవతారకం హాస్పిటల్‌కి వచ్చాను. నా ఫ్యామిలీ మెంబర్స్ కూడా నాకు హెల్ప్ చేయని పరిస్థితుల్లో.. హాస్పిటల్ వాళ్లే నాకు ఫ్యామిలీలా నిలబడ్డారు. ఈ రోజు నేను కోలుకుని.. మళ్లీ ఆర్టిస్ట్‌గా కొనసాగుతున్నానంటే.. అందుకు కారణం ఆ హాస్పిటలే అని చెప్పారు. చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది..' అని శ్రీలీల చెప్పుకొచ్చింది.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM